RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

\- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :71 || హైదరాబాద్ || ఆదివారం, ఏప్రిల్ 07, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



# ప్రజల మాటే.. మా మేనిఫెస్టో

- తుక్కుగూడలో 'న్యాయపత్రం' పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ...
- యువతకు ఏడాదికి రూ.1 లక్ష ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ
- నారీ న్యాయ్‌లో భాగంగా పేదింటి మహిళకు రూ.1 లక్ష ఇస్తామన్న రాహుల్ గాంధీ
- కిసాన్ న్యాయ్‌లో భాగంగా స్వామినాథన్ ఫార్ములా ప్రకారం మద్దతు ధర ఇస్తామని హామీ
- కార్మికులకు కనీస వేతనం రూ.400 ఉండేలా చూస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత
- తొంబై శాతం దళిత, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తామన్న రాహుల్ గాంధీ

తుక్కుగూడ

తుక్కుగూడ 'జన జాతర' బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'న్యాయపత్రం' పేరుతో విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో ఐదు గ్యారెంటీలు ఇచ్చారు. ఐదు న్యాయసూత్రాల్లో యువతకు శిక్షణ, మహిళల కోసం నారీ న్యాయ్, రైతుల కోసం కిసాన్ న్యాయ్, కార్మిక్ న్యాయ్, తొంబై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సమన్యాయం అందిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రానికి సంబంధించిన గ్యారెంటీల మేనిఫెస్టోను విడుదల చేశామని, ఇప్పుడు జాతీయ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడి నుంచే



## నాలుగు నెలల్లోనే వ్యవసాయం సంక్షోభం

- రైతు బంధు కోసం పెట్టిన రూ. 7 వేల కోట్లు ఏమయ్యాయి
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం దున్నపోతుతో సమానం
- కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారు
- పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు
- రైతులకు 500 బోనస్ ఇవ్వమని అడిగితే ఎలక్షన్ కోడ్ ఉందని సీఎం, మంత్రులు చెబుతున్నారు
- పాలన తన చేతుల్లో లేదని సీఎం రేవంత్ అనడం సిగ్గు చేటు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్న తమ నేత కేసీఆర్.. ఎర్రటి ఎండలో ప్రజల్లో తిరిగితే.. సీఎం రేవంత్ ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం దున్నపోతుతో సమానమని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయిన నాలుగు నెలల్లోనే వ్యవసాయం సంక్షోభ

## 25 మంది ఎమ్మెల్యేలు రెడీ

- మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు
- 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారం వల్ల బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు
- ముఖ్యమంత్రిగా కేసీఆర్ అడ్డగోలుగా ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు బొంద పెట్టారన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- లత్కోర్... రండలు... చవటలు... దద్దమ్మలు... ఇవేం మాటలని ఆగ్రహం



హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు 25 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని వివరించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారం వల్ల బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. ఆ పార్టీ బలం 104 మంది ఎమ్మెల్యేల నుంచి ఆ సంఖ్య 39కి చేరిందని ఉత్తమ్ కుమార్ గుర్తుచేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటనలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధం అని ఉత్తమ్ తేల్చి చెప్పారు. కేసీఆర్ పాస్ పోర్టులు విక్రయించి, కాంట్రాక్టర్లకు బ్రోకర్ల లాగా తాను పనిచేయలేదని మండిపడ్డారు.



## ప్రజలకు హై అలర్ట్.. ఈ రాష్ట్రాలవారికి వడదెబ్బ ముప్పు

- అత్యవసరం అయితే తప్పా బయటకి వెళ్లవద్దని వైద్యులు సూచన
- గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు
- ఆది, సోమ వారాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా
- ఇప్పటికే చాలా చోట్ల ఎండవేడిని తట్టుకోలేక పిట్టల్లా రాలుతున్న ప్రజలు
- భారత వాతావరణ శాఖ తాజా హెచ్చరిక

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 200 సీట్లలో గెలవడం కూడా కష్టమే

## తెలంగాణలో అసలు ఆట మొదలైంది



- రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగుకాబోతుంది
- గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ గారడీలు చేస్తోంది
- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు సాధించబోతుంది
- రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికల ఆట మొదలైందన్నారు రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగుకాబోతుందన్నారు. అలాగే, గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ గారడీలు చేస్తోందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాగా, కిషన్‌రెడ్డి బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు సాధించబోతుంది. ఫిర్ ఏక్ మోదీ సర్కార్ అని

## ఒక్క నిర్ణయం వందేళ్ల గమనాన్ని నిర్దేశిస్తుంది



- భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించడానికి బీజేపీ పాటు పడుతోంది
- 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుంది
- బీజేపీ పాలనలో రాజస్థాన్ అభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేరుకుంది
- ప్రధాని నరేంద్ర మోదీ

# సంపాదకీయం

## విద్యాహక్కు చట్టం అమలు ఏది?

పాఠశాలలకు వెళ్లాల్సిన బడి ఈడు పిల్లలు బడిలో చేరడం, చేరినవారు కొనసాగడం, వారందరూ ఆనందంగా అర్థవంతంగా నేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన ,స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడానికి 13 ఏళ్ల క్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. 6-14 వయసు గల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈ చట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలన్నీ పాతిక శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే ఈ చట్ట నిబంధనను ఖాతరు చేస్తున్న వారు కనిపించడం లేదు. అడ్డంగా చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది.

విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో 6 కోట్ల మంది పిల్లలు పాఠశాల మొహమే చూడడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యా హక్కు చట్టం అమలులోని సాధకబాధకాలను సమీక్షించాల్సిన తరుణమిది. సమాజంలో కొంత మంది పిల్లలు బడి బయట ఉండడం, బాల కార్మికులుగా పనుల్లో, కారా?నాల్లో, గనుల్లో పని చేయడం వారి ప్రవేశానికి పాఠశాల నియమ నిబంధనలు అడ్డంకి రావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక హక్కుగా మారిన విద్యను పిల్లలు అందరూ పొందడానికి 'ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కుల చట్టం -2009' అనే చట్టం ఏప్రిల్ 1, 2010 నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చింది. చట్టం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ అప్పటి ప్రధాన మంత్రి మాట్లాడుతూ జాతి, మత, కులాలకు అతీతంగా దేశ బాలలందరినీ బడిలో చేర్పించి నాణ్యమైన విద్యను చట్టం ద్వారా అందిస్తామని అన్నారు. కానీ నేటికీ చట్టం ప్రధాన ఉద్దేశం నెరవేరలేదు.

చట్టం సక్రమంగా అమలు కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో 6% నిధులను విద్యాభివృద్ధికి కేటాయించాలి. అరకొర కేటాయింపులతో అద్భుత ఫలితాలు సాధించడం సాధ్యం కాదనే విషయాన్ని గతం లో సుప్రీం కోర్టు తేల్చి చెప్పినా కూడా ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కేటాయిస్తున్న నిధులు పేలవం గా ఉంటున్నాయి. నేటికీ ప్రాథమిక పాఠశాల లేని గ్రామాలు, మౌలిక సదుపాయాలు లేమి, ఉపాధ్యాయుల కొరతతో విద్యా రంగం దురవస్థలపాలు అవుతున్నది. కరోనా కాలంలో దేశంలో 92 లక్షల మంది బాలబాలికలు బడికి దూరం అయ్యారని పలు గణాంకాలు విశ్లేషణ చేస్తున్నాయి. అలాగే వందకు పాతిక శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడిమానివేస్తున్నట్లు మన రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఈ చట్టం అమల్లో భాగంగా బడి ముఖం చూడని పిల్లలకు పాఠశాలలో చేర్పించేందుకు ఉద్దేశించిన పథకం సమగ్ర శిక్ష అభియాన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఎందుకు కొరగానిదిగా మారింది. విద్యా హక్కు చట్టం సెక్షన్ 12 ప్రకారం దేశంలోని ప్రతి కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఇందులో భాగంగా వికలాంగులు, అనాథలు, వీధి బాలలకు 5 శాతం, ఎస్‌సి బాలలకు 10%, గిరిజన బాలలకు 4%, వెనుకబడిన వర్గాల పిల్లలకు 6% సీట్లను ఉచితంగా కేటాయించాలి. కానీ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కనీసం 10 శాతం పాఠశాలలు కూడా ఈ చట్టం నిబంధనలను పాటించడం లేదు. అలాగే సెక్షన్ 13 ప్రకారం ప్రాథమిక స్థాయిలో వివిధ పాఠశాలల్లో పిల్లల ఎంపిక కొరకు ఎలాంటి ఎంట్రన్స్‌లను నిర్వహించకూడదు. కానీ ఈ చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తూ మన రాష్ట్రంలో గురుకుల, ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ఎంపిక కోసం ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం ఎలాంటి క్యాపిటేషన్ రుసుములు తీసుకోకూడదు.కానీ ఈ చట్టం నిబంధనలు బేఖాతరు చేస్తూ డొనేషన్, అడ్మిషన్ ఫీజులను ఇబ్బడిముబ్బడిగా వసూలు చేస్తున్నాయి. అలాగే సెక్షన్ 18 ప్రకారం గుర్తింపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడపరాదు. అలా నడిపితే ఈ చట్టం నిబంధనల ప్రకారం జరిమానాలు వసూలు చేయవచ్చు. కానీ చాలా గ్రామీణ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు నెలకొల్పుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలను నడుపుతున్నారు. దీనిపై ప్రభుత్వాల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం సత్ఫలితాలను ఇవ్వాలంటే విద్యా హక్కు చట్టం సెక్షన్ 25 ప్రకారం మొదట పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రస్తుతం దేశంలో 9 లక్షల ఉపాధ్యాయ పోస్టులు, అలాగే రాష్ట్రంలో దాదాపుగా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.విద్యా హక్కు చట్టం నిబంధనలకు అనుగుణంగా వాటిని వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి. పనుల్లో, గనుల్లో, కారా?నాల్లో కర్మాగారాల్లో పని చేస్తున్న బాలకార్మికులను ఆపరేషన్ స్మైల్ వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు గుర్తిస్తూ బడి ఈడు పిల్లలందరూ బడిలో కొనసాగేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా పాఠశాల విద్య ఉండాలి. అలాగే నిష్ఠ వంటి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలతో ఉపాధ్యాయు విద్యను మరింత అభివృద్ధిపరచాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం ఏకతాటిపై నిలిచి మొక్కవోని దీక్షతో కృషి చేస్తే విద్యా హక్కు చట్టం లక్ష్యాలు నెరవేరుతాయి.

# జీవనశైలే ఆరోగ్యానికి కీలకం

మనిషి ఆరోగ్యంతోనే కుటుంబ, దేశ ఆర్థికారోగ్యం ముడిపడి ఉన్నది. ఆధునిక ప్రపంచంలో మనిషి ఆరోగ్యం కన్నా డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. డబ్బు యావలో ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతున్నారు. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదనే నానుడిని ఎవరూ గుర్తించడం లేదు. కోవిడ్ తర్వాత మనుషుల ఆలోచన, ప్రవృత్తిలో కొంత మార్పు వచ్చినా మళ్ళీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఉరుకుల పరుగుల జీవితం, తోటి వారి సంపదతో నిత్యం బేరీజు లాంటి అంశాలు మనిషి జీవన శైలిని కల్లోలంగా మారుస్తున్నాయి. ఒత్తిడి, అలసట, అసూయతో కూడిన మారని జీవన శైలి సకల అనర్థాలకు దారి తీస్తున్నది. ఏ క్షణాన ఎవరి ప్రాణం పోతుందో తెలియని అనిశ్చిత పరిస్థితిలో మనుషులు జీవిస్తున్నారు.

మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, స్థూలకాయం, బ్రెయిన్ స్ట్రోక్ లాంటి అనేకానేక ప్రాణాంతక వ్యాధులకు దారి తప్పిన జీవన శైలే మూల కారణమని అనేక ఆరోగ్య నివేదికలు ఎప్పటికప్పుడు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా జీవన శైలిలో మార్పు కనిపించడం లేదు. బ్యాక్టీరియా లేదా వైరస్‌తోనే జబ్బులు వస్తాయనుకుంటే పొరపాటు. మనం తినే తిండి, దాని పరిమాణం, అది తీసుకునే సమయం, దానిలో వాడిన ఉప్పు, కారం, ఫైబర్, ప్రొటీన్ లాంటివన్నీ జీవన శైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. ఇదే కాకుండా ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, మితిమీరిన కామవాంఛ లాంటివి కూడా జీవన శైలి తోవలోకి వస్తాయి. తినే తిండే కాకుండా నిద్రించే సమయం కూడా జీవన విధానాన్ని తెలియజేయడమే కాకుండా సకల అనారోగ్యాలకు అవే దారి తీస్తున్నాయి. 'చికిత్స కన్నా నివారణ మేలు' అనే నానుడి అందరికీ తెలిసిన విషయమే అయినా ఆచరించే వారు కరువు కావడం వల్లనే ప్రాణాంతక వ్యాధులు విజృంభిస్తున్నాయి. క్యాన్సర్, గుండె జబ్బులు, దయాబెటీస్ లాంటి జబ్బులకు భారత దేశం అగ్ర స్థానంలో ఉందనే నివేదికలు కూడా మన జీవన శైలి ఎంత కల్లోలభరితంగా మారిందో తెలియజెపుతున్నది. జీవన శైలిలో విప్లవాత్మక మార్పులు రావాలని సామాజిక వేత్తలు, ఆరోగ్య నిపుణులు ఎన్ని రకాలుగా తెలియజెపుతున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా ఆసుపత్రుల పాలై తమ కష్టార్జితంలో సింహ భాగం జబ్బులకే ఖర్చు పెడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా ప్రజల్లో మార్పు కనిపించడం లేదు. ప్రభుత్వం లేదా పాలకుల్లో కూడా జీవన శైలి ఒక ప్రధాన అంశమనే అవగాహన లోపిస్తున్నది.పాలకులు ఈ విషయంలో ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలి. జీవన శైలి విషయంలో ప్రజల్లో మార్పు తేవడంతో పాటు దానికి దారి తీస్తున్న కారణాల విషయంలో పాలనా విధానాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా డ్రగ్స్, ఆల్కహాల్, ధూమపానాన్ని కఠినంగా నియంత్రించడానికి బదులు పాలకులు వాటినే ప్రభుత్వానికి, తమకు ఆదాయ వనరుగా మలుచుకోవడాన్ని మించిన విషాదం మరొకటి లేదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమైనది. రోగానికి ముందే అది ముదరక ముందే వచ్చే రోగాన్ని నిర్ధారించే వ్యాధి పరీక్షలను ఖరీదు కాకుండా పాలకులు నివారించాలి. ఈ పరీక్షల ఖర్చును ప్రజలకు అందుబాటులో ఉంచాలి. లేకుంటే ప్రజలకు వ్యాధి నిర్ధారణకు ముందుకు రాకుండా చావుకు దగ్గరవుతున్నారు.ప్రజల ఆరోగ్యమే ప్రధానమని పాలకులు గుర్తించకపోతే ప్రాణాంతక వ్యాధులు కుటుంబాలనే కాకుండా ఆర్థిక వ్యవస్థను కూడా ధ్వంసం చేస్తాయని తెలుసుకోవాలి. పిల్లల నుంచి వృద్ధుల దాకా ఆరోగ్యంపై, జీవన శైలిపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి. అవసరమైతే జీవన శైలిని కూడా పాఠ్యాంశంగా రూపొందించాలి. ఆరోగ్య, అనారోగ్య ఆహారమేదో తెలియజెప్పాలి. ఈ విషయంలో ఇటీవల కాలంలో చెప్పుకోవాల్సి వస్తే కర్నాటక ప్రభుత్వం ఒక ఆదర్శనీయ నిర్ణయం తీసుకున్నది.ఆ రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్‌కు కారణమయ్యే ముడి పదార్థాలు వాడిన పీచు మిఠాయి, మంచూరియాలపై నిషేధం విధించింది.

వీటిని తరచుగా తినేవారు క్యాన్సర్ బారిన పడుతున్నారనే నివేదికలు రాగానే ప్రభుత్వం ఆ ఆహారంపై నిషేధం ప్రకటించడం హర్షనీయం. కేంద్రమూ, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోకుంటే ప్రజారోగ్యం బాగుపడదు. ప్రభుత్వాలు ఆదాయం కోసం దురలవాట్లను ప్రోత్సహించకూడదు. అవసరమైతే చక్కటి జీవన శైలిని అవలంబించే వారికి ప్రోత్సాహకాలు ఇచ్చి ఆరోగ్య సమాజం నిర్మాణమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా సకల దురలవాట్లకు దూరంగా ఉండి శారీరక శ్రమను పెంచితే తప్ప జీవన శైలి బాగుపడదు.

# ఇజ్రాయిల్, గాజా యుద్ధానికి ఆరు మాసాలు



పాలస్తీనాలోని ప్రముఖ నగరం గాజాలో మానవీయ పరిస్థితులు మంటగలుస్తున్నాయని, రంజాన్ పండుగ నేపథ్యంలో సత్వరమే బేషరతుగా ఇజ్రాయిల్ సైనిక దాడులను/కాల్పులను ఆపాలని, హమాస్ చేపట్టిన బందీలను వెంటనే విడుదల చేయాలని 25 మార్చి 2024న తొలిసారి యూఎస్ గైర్హాజర్ అయినా ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఏకాభిప్రాయానికి వచ్చి ప్రకటన చేయడం ఆహ్వానించదగిన పరిణామం. ఐరాస భద్రతామండలి ఆలస్యంగానైనా ఇటీవల తీసుకున్న తీర్మానం ప్రకారం గాజా నగరవాసులకు మానవీయ సహాయం సత్వరమే అందించాలని నిర్ణయించడం కూడా ముదావహంగా ఉన్నది. యూఎన్ భద్రతామండలి తీర్మానం సూచన మాత్రమే అని, వెంటనే కాల్పుల విరమణ అమలు కావడం ఆయా దేశాల మీద మాత్రమే ఆధారపడుతుందని యూఎస్ తెలుపడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య విభేదాలు మరిచి కాల్పుల విరమణను అమలు పరచాలని, మానవీయత మంటగలిసే యుద్ధాలు శాశ్వత పరిష్కారాలు కావని ఇరుపక్షాలు గుణపాఠం నేర్చుకోవాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని వలసలు వెళ్లడం, పిల్లలు కూడా తుది శ్వాస విడవడం హృదయవిదారకంగా ఉండడం చూస్తున్నాం. యుద్ధం దీర్ఘకాలం పాటు కొనసాగుతుందా..!

07 అక్టోబర్ 2023న హమాస్ ఆకస్మికంగా దక్షిణ ఇజ్రాయిల్ ఆవాసాలపై చేసిన దాడుల్లో 1,200 మంది మరణించగా, 240 మంది బందీలుగా హమాస్ చేతుల్లో పట్టుబడ్డారు. మానవీయ సేవల్లో భాగంగా పోలియో, టిబి, మీసిల్స్, హెపటైటిస్ లాంటి ప్రమాదకర వ్యాధుల కట్టడికి యూనిసెఫ్ ద్వారా 6 లక్షలకు పైగా డోసుల టీకాలు గాజా నగర పిల్లల నిమిత్తం అందించబడ్డాయి. వీటితో పాటు దాదాపు వేయి ట్రక్కులకు పైగా ఆహారం, నీరు, ఔషధాలు, గుడార సామాగ్రి కూడా అందించబడుతున్నది. గాజాలో నేడు స్మశాన వాతావరణం కనిపిస్తున్నది. ఆహారం, సురక్షిత తాగునీరు, కనీస ఔషధాలు కరువైనాయి. ఇంత జరిగినా హమాస్‌ను తుదముట్టించే వరకు ఈ యుద్ధం 2024లో కూడా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని ఇజ్రాయిల్ మిలిటరీ అధికారులు తెలుపడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి.

అమానవీయ మారణహోమం:

ఈ యుద్ధంతో గాజా నగరంలో 85 శాతం జనాభాకు (మొత్తం జనాభా 23 లక్షలు) పైగా ప్రజలు తమ ఇండ్లను కోల్పోయి వలసలు వెళ్లడి జరిగింది. ఇప్పటి వరకు 31,000 మందికి పైగా పాలస్తీనియన్లు, అందులో 13,000 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో పాటు 70,000లకు పైగా మంది పౌరులు గాయపడడం నమోదైంది. గత నవంబర్‌లో జరిగి తాత్కాలిక ఒప్పందం ప్రకారం కొద్ది మంది ఇజ్రాయిల్‌కు చెందిన బందీలను హమాస్ విడుదల చేయడం, ఇజ్రాయిల్ కాల్పుల్లో 30కి పైగా బందీలు చనిపోవడం కూడా జరిగిపోయింది. చనిపోయిన వారిలో సైనికులతో పాటు సాధారణ అమాయక పౌరులు/పిల్లలు కూడా ఉండడం యుద్ధ నీతి నియమాల ఉల్లంఘణ కిందికి వస్తుందని కూడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గాజా ప్రజలు, పిల్లలు ఆకలి కేకలు వేయడం, కనీస అవసరాలకు అర్రులు చాచడం చూస్తున్నాం. గాజాలో నిత్యావసర సరుకుల ధరలు చుక్కలను అంటుతుంటున్నాయి. ఇజ్రాయిల్ విచక్షణారహితంగా పౌర ఆవాసాలపై కావాలనే దాడులు చేయడంతో యుద్ధ నీతి తుంగలో తొక్కినట్లు అయ్యింది. ఇజ్రాయిల్ ఏరియల్ బాంబులు, "డంబ్ బాంబులు" నగరాలపై లక్ష్యంగా ప్రయోగిస్తుండడంతో సాధారణ పౌరులు, పిల్లలు చనిపోవడం లేదా గాయపడడంతో పాటు ఇండ్లు నేలమట్టం కావడం అమానవీయంగా తోస్తున్నది.

ఇజ్రాయిల్‌పై ఎర్ర సముద్ర వేదికగా హౌతీస్ ఆవేశ దాడులు::

యెమెన్‌కు చెందిన ఇరానీ-బ్యాక్డ్ హౌతీస్ సంస్థ గత నవంబర్ 2023 నుంచి పాలస్తీనా ఇస్లామిక్ హమాస్ సంస్థకు సంఘీభావంగా ఎర్ర సముద్రం మీదుగా ఇజ్రాయిల్‌తో పోరు చేస్తున్నది. దీనితో భారత్ లాంటి దేశాలకు ముడి చమురు రవాణాకు దగ్గరి దారైన సుయజ్ కెనాల్ మార్గాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ప్రత్యామ్నాయ 'కేప్ ఆఫ్ గుడ్ హోప్' మార్గంలో ముడి చమురు రవాణాకు దూరాలు పెరిగి భారత్, యూరోప్ దేశాలపై రవాణా ఖర్చుల ఆర్థిక భారం అధికం అవుతున్నది.

గాజాలో జరుగుతున్న మారణహోమానికి ఇజ్రాయిల్ చరమగీతం పాడాలని, సత్వరమే బేషరతుగా ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించి గాజా ముస్లిమ్ సమాజం ఆనందంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకోవాలని ప్రపంచ మానవాళి ఆశపడుతున్నది. ఇప్పటికైనా ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ మానవత్వ కోణంలో యుద్ధాన్ని ఆపాలని కోరుకుందాం.

# సుస్థిరాభివృద్ధిలో పర్యావరణ సవాళ్లు

ఇటీవలి సంవత్సరాలలో వ్యక్తులు, వ్యాపారులు, ప్రభుత్వాలు పర్యావరణ సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించడంతో స్థిరత్వం భావన గణనీయమైన ట్రాక్షన్‌ను పొందింది. వాతావరణ మార్పు నుండి వనరుల క్షీణత వరకు, మన గ్రహం ఎదుర్కొంటున్న బెదిరింపులు కాదనలేనివి, స్థిరమైన విధానాల కోసం చర్యకు సమిష్టి పిలుపునిస్తుంది. సుస్థిరత, దాని ప్రధాన అంశంగా భవిష్యత్ తరాల వారి స్వంత అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని రాజీపడకుండా ప్రస్తుత అవసరాలను తీర్చడం. ఇది మన పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడం, ఆర్థిక శ్రేయస్సును నిర్ధారించే లక్ష్యంతో విస్తృత శ్రేణి సూత్రాలు, చర్యలను కలిగి ఉంటుంది. సుస్థిరతను స్వీకరించడం కేవలం నైతిక అవసరం కాదుబీ మన గ్రహపు ఆరోగ్యాన్ని కాపాడటానికి, అందరికీ మంచి భవిష్యత్తును అందించడానికి ఇది చాలా అవసరం.

పర్యావరణ నిర్వహణ అనేది సుస్థిరత ప్రధానాంశాలలో ఒకటి. వీటిలో కార్బన్ పాదముద్రలను తగ్గించడం లేదా సహజ వనరులను సంరక్షించడం లేదా జీవవైవిధ్యాన్ని రక్షించడం వంటివి ఉంటాయి. పునరుత్పాదక ఇంధన వనరులను మార్చడం లేదా శక్తి సామర్థ్య సాంకేతికతలను స్వీకరించడం వంటి చర్యల ద్వారా వ్యక్తులు లేదా సంస్థలు పర్యావరణ స్థిరత్వాన్ని కొనసాగించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున అవలంబించినట్లయితే నీటి వినియోగాన్ని తగ్గించడం లేదా వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం వంటి సాధారణ చర్యలు విస్తృత స్థాయిలో అవలంబించినప్పుడు గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. నీటి వినియోగాన్ని తగ్గించడం లేదా వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం వంటి చిన్న సామాజిక సమానత్వం, న్యాయాన్ని ప్రోత్సహించడం కూడా అంతే ముఖ్యమైనది. సుస్థిరాభివృద్ధి తప్పనిసరిగా అందరినీ కలుపుకుపోగలగాలి.

ప్రజలందరి అవసరాలను తీర్చాలి. ముఖ్యంగా పర్యావరణ క్షీణత, వాతావరణ మార్పుల వల్ల అసమానంగా ప్రభావితమైన అట్టడుగు వర్గాలకు సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, సమానమైన విధానాలను అనుసరించడం ద్వారా ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారాన్ని పొందగలిగే మరింత స్థితిస్థాపకమైన, న్యాయమైన సమాజాలను మనం నిర్మించగలము. ఇంకా, స్థిరత్వం, ఆర్థిక శ్రేయస్సుతో ముడిపడి ఉంటుంది. సుస్థిరత అనేది ఆర్థిక వృద్ధికి నష్టాన్ని కలిగిస్తుందనే అపోహకు విరుద్ధంగా, స్థిరమైన పద్ధతులను స్వీకరించడం వాస్తవానికి ఆవిష్కరణకు దారి తీస్తుందని, ఉద్యోగాలను సృష్టించగలదని, ఆర్థికాభివృద్ధిని ప్రేరేపించగలదని అనేక ఉదాహరణలు మనముందున్నాయి. ఉదాహరణకు పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడం, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడమే కాకుండా వ్యాపారాలు, వ్యవస్థాపకులకు లాభదాయకమైన అవకాశాలను అందించే అభివృద్ధి చెందుతున్న హరిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

మానవ చరిత్రలో మనం క్లిష్ట సమయంలో నిలబడినందున, స్థిరమైన చర్య ఆవశ్యకత ఎన్నడూ లేనంతగా నేడుఉంది. క్రియారహిత పరిణామాలు భయంకరమైనవి కాగలవు. వాటి ద్వారా వాతావరణ సంబంధిత విపత్తులు, జీవవైవిధ్య నష్టం, సామాజిక అశాంతి ఎక్కువగా ప్రబలుతున్నాయి. అయితే, సవాళ్ల మధ్య సుస్థిరత పరిస్థితి ఆవశ్యకత సమష్టి మేల్కొలుపును, పచ్చటి, మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు మార్గాన్ని ఏర్పరచడానికి నిబద్ధతను సూచిస్తుంది. మన జీవితంలోని అన్ని అంశాలలో సుస్థిరతను స్వీకరించడం- వ్యక్తులు, వ్యాపారులు, ప్రభుత్వాలు, పౌర సమాజం- మనందరికీ విధిగా ఉంది.పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం, విధాన మార్పు కోసం వాదించడం లేదా స్థిరమైన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ద్వారా అయినా, మరింత స్థిరమైన ప్రపంచాన్ని రూపొందించడంలో మన లో ప్రతి ఒక్కరికీ పాత్ర ఉంటుంది. కలిసి పని చేయడం, సమష్టి చర్య ఉపయోగించడం ద్వారా మనం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి ప్రజలు, మన భూగోళం సామరస్యంతో అభివృద్ధి చెందే విధంగా భవిష్యత్తును నిర్మించగలము. సుస్థిరత అనేది కేవలం బజ్‌వర్డ్ కాదు. ఇది మన కాలంలోని పర్యావరణ, సామాజిక సవాళ్లను పరిష్కరించాలంటే మన నిర్ణయాలు, చర్యలను తప్పనిసరిగా తెలియజేయాల్సిన మార్గదర్శక సూత్రం. సుస్థిరతను స్వీకరించడం ద్వారా రాబోయే తరాలకు ఉజ్వలమైన, మరింత దృఢమైన భవిష్యత్తును మనం సృష్టించగలము.

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు. దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడిపడి ఉన్నవే. చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం. కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు.



డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు.1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు.రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు.

విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాలను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

## తెలంగాణ రాష్ట్ర బిడ్డ కార్పొరేషన్ చైర్మన్ రాయల కు ల సన్మానం



పాలేరు ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావును బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఖమ్మంలోని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లాంటి మంచి వ్యక్తి మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు.



ఖానాపురం ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన తక్కలపల్లి రవీందర్ రావును మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ జాడి అచ్చితం శాలువా కప్పి పూలబొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని, నాయకులు బొంపల్లి అనిల్, వేంపల్లి నరసయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే



గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల ఈర్లబండ గ్రామానికి చెందిన వారు గద్వాలకు సొంత పని మీద ఆటోలో బయలుదేరారు. దారిలో ఆటో బోల్తాపడడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెంటనే గద్వాల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న ఈర్లబండ గ్రామస్తులను శనివారం పరామర్శించడం జరిగింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఎలాంటి ఆపద జరగలేదు. కొద్దిపాటు గాయాలు కావడం జరిగింది. డాక్టర్ తో మాట్లాడి బాధితురాలుకు మెరుగైన వైద్యము అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట వెంటనే జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, అమరేష్,, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం



కుకునూర్ పల్లి 06ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):
ఈ రోజు బీజేపీ44వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా కుకునూర్ పల్లి మండల కేంద్రం లోమండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో భారతియా జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు టిఫిన్ బయోటెక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశం మొత్తంలో 400పై చిలుకు స్థానాలను గెలిపించలని అందులో మన అభ్యర్థి రఘునందన్ రావు గారు కూడా ఉండాలని కోరుకుంటూ మన పార్టీ గెలుపు కోసం అటల్ బీహారీ వాజపేయి మరియు లాల్ కృష్ణ అద్వానీ గార్ల ఆశయాలకు అనుగుణంగా జేపీ నడ్డ మరియు కిషన్ రెడ్డి గారి సారథ్యంలో మూడవాసారీ మోదీ గారిని ప్రధాన మంత్రి ని చేయడానికి కార్యకర్తలు అహర్నిశలు కష్టపడుతూ పని చేయాలి అని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పార్టీ సినియర్ నాయకులు మరియు మండల కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాలుగొనడం జరిగింది

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

కూకట్‌పల్లి, ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గం124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ నగర్ కాలనీకి చెందిన బ్లాక్ నెంబర్ 197 లో నివసించే వాసు, వనజ దంపతుల కుమారుడు వివేక్(15) అనివార్య కారణాలతో ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేతతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ.**





ములుగు, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ అన్నారు.

శుక్రవారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన o సమావేశ మందిరం లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు.మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి తుల రవి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రుల ఇలాఖాలో నిరుపేద గిరిజన గుడిసెల గల్లంతు.,....!!!

**-కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటే నిరుపేద గిరిజన గుడిసెలు కూల్చడమేనా....!!!!**
**-గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి సస్పెండ్ చేయాలి**
**-గిరిజనులు, పోలీసులు మధ్య పోడు భూముల ఘర్షణపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**
**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సామేలుపై అక్రమ కేసిన ఎత్తివేయాలి**
**- పిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు**



ఖమ్మం, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు, గిరిజన మహిళలపై దౌర్జన్యంగా, విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, పోడు భూము సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు,

రుద్రాక్షపల్లి, చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి వివరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని, నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం,

పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని, అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిఫిన్ పై బైటెక్ కార్యక్రమం





ఊరుకొండ ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిఫిన్ పై బైటెక్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునివ్వడంతో ఊర్కొండ మండలం కేంద్రంలో ముచ్చర్లపల్లి గ్రామంలో టిఫిన్ పై బైటెక్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు అక్కడి కార్యకర్తలతో వారు మాట్లాడుతూ ఒక వార్డ్ మెంబర్ ఎలక్షన్ ఏ విధంగా తీసుకుంటారో అంత సీరియస్ గా ఈ పార్లమెంట్ ఎన్నికలు తీసుకోవాల్సిందిగా సూచించారు మోడీ చార్సోబర్ అనే సంకల్పం ప్రతి ఒక్కరిలో ఉండాలి అని తెలియజేశారు అందులో భాగంగా ముచ్చర్ల పల్లి గ్రామంలో నాయకులు కార్యకర్తలు లక్ష్మారెడ్డి ధర్మారెడ్డి రామ్ రెడ్డి బూత్ అధ్యక్షులు రాజ్నారం రెడ్డి. లక్ష్మా రెడ్డి శివరాం రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్ పరశురాములు కార్యదర్శి శివుడు బీజేవైఎం నాయకులు శివశంకర్ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు బ్రహ్మాచారి అర్జున్ రెడ్డి రవీందర్ సీనియర్ నాయకులు సందీప్ కుమార్ జంగయ్య శివకుమార్ రాములు మేస్త్రి ఆంజనేయులు గోపి గాంధీ తాతగారు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం



కుకునూర్ పల్లి 16(వుదయం ప్రతినిధి):ఈ రోజు బీజేపీ44వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా కుకునూర్ పల్లి మండల కేంద్రం లోమండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో భారతియా జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు టిఫిన్ బయోటెక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశం మొత్తంలో 400పై చిలుకు స్థానాలను గెలిపించలని అందులో మన అభ్యర్థి రఘునందన్ రావు గారు కూడా ఉండాలని కోరుకుంటూ మన పార్టీ గెలుపు కోసం అటల్ బీహారీ వాజపేయి మరియు లాల్ కృష్ణ అద్వానీ గార్ల ఆశయాలకు అనుగుణంగా జేపీ నడ్డ మరియు కిషన్ రెడ్డి గారి సారథ్యంలో మూడవాసారీ మోదీ గారిని ప్రధాన మంత్రి ని చేయడానికి కార్యకర్తలు అహర్నిశలు కష్టపడుతూ పని చేయాలి అని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పార్టీ సినియర్ నాయకులు మరియు మండల కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాలుగొనడం జరిగింది

## గజ్వేల్ సభ కు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు



కుకునూర్ పల్లి 02ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):కుకునూర్ పల్లి మండలం నుండి మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిస్తామని సిద్దిపేట జిల్లా కొండపాక మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గజ్వేల్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తల తో బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు

## తుక్కుగూడ జనజాతర సభకు తరలి వెళ్లిన పరకాల కాంగ్రెస్ నాయకులు!



పరకాల, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "జనజాతర" సభకు పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల పట్టణం నుండి నాలుగు బస్సుల్లో సుమారు రెండు వందల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ వెంట తరలి వెళ్లారు.హైదరాబాద్ తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన జనజాతర సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరై ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మ్యానిఫెస్టో రిలీజ్ చేయనున్నారు. జన జాతరను మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ లు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళ, యువజన, విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను, నర్సరీలను, త్రాగునీటి సమస్యలను పరిశీలించిన

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ్ రావు**
**ఎమ్ పి డి ఓ వెంకటయ్య**





అలంపూర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) అయిజ మండలం సంకాపురం, బింగిదొడ్డి గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులను, నర్సరీలను, త్రాగునీటి సమస్యలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ్ రావు శనివారం పర్యవేక్షించడం జరిగింది. ఉపాధి హామీ పని జరిగే ప్రదేశంలో సౌకర్యాలు అనగా త్రాగునీటి సౌకర్యం, సేడ్ నెట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ప్రతి రోజు వారి కూలికి ప్రతిరోజు 300 రూపాయలు పడేటట్లు కొలతలు ఇచ్చి పని చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా పనికొచ్చిన ప్రతి జాబ్ కార్డ్ వంద రోజులు పూర్తి అయ్యేటట్లు ప్రతి కుటుంబానికి వంద రోజులలో 25 వేల నుంచి 30 వేల వరకు వేతనం వచ్చేటట్లు కొలతలు ఇచ్చి పని చేయించాలని చెప్పడం జరిగింది. సంకాపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పని జరిగే ప్రదేశంలో అన్ని సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.

అక్కడ జరుగుతున్న మట్టి కట్టలు పనిని చూసి మంచిగా చేయుచున్నారు అని డిఆర్డిఓ సంతోషం వ్యక్తం చేశారు. సంకాపురం గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యల గురించి క్షేత్రస్థాయిలో డిఆర్డిఓ పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీఓ రాజేష్, లాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు అశోక్, భాస్కర్, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్.

## -మూల మధుకర్ రెడ్డి.





బయ్యారం ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): బయ్యారం మండల సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి,నర్సయ్య దంపతులు నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.అదే విధంగా ఉప్పలపాడు తండాకు పానుగోతు కబీర్ కుమార్తె వివాహ రెసెప్షన్ కు హాజరు అయినా బయ్యారం పిఏసియస్ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,ఏనుగుల రాకేష్,నుగోతు వెంకన్న, సొసైటీ కార్యవర్గ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

**సాగు తాగు నీటికి రైతులకు ప్రజలకు,మూగ జీవాలకు నీటి ఎద్దడి లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి.**

**రైతు బంధు ,రుణ మాఫీని వెంటనే రైతుల ఖాతాలో వేయాలి.**

**రైతులకు అన్యాయం చేస్తే రైతులే రేవంత్ రెడ్డి ని బొంద పెడతారు**

**మధిర రైతు నిరసన దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**



మధిర ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి): మధిర పాత రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పిలుపుమేరకు రైతు గోస నిరసన దీక్ష కార్యక్రమాలను చేపట్టడం జరిగింది దానిలో భాగంగా ఈరోజు మధిరలో జిల్లా పరిషత్ చైర్మన్, మరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి నిరసన దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి %దీ=ూ% ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు పెద్ద ఎత్తున హాజరై ఎండిపోయిన పంటలను తీసుకొచ్చి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో రైతులు ఆనందంగా సుభిక్షంగా ఉన్నారని రైతుబంధు రైతు బీమా రుణమాఫీ లాంటి మరెన్నో కార్యక్రమాలను సకాలంలో రైతులకు అందజేయడం జరిగిందని కానీ సాధ్యం కాని 420 అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన మూడు నెలలకే రైతులకు సాగునీరు, విరామం లేని కరెంటు, ప్రజలకు, మూగజీవాలకు తాగు నీరు అందించలేని పరిస్థితి వచ్చిందని ఇలాంటి చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఓటు వేసినందుకు ప్రజలు కుమిలిపోతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి అరిగి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణుబాబు,రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, కౌన్సిలరీ ఇక్బాల్, ప్యారి,%దీఎ=%, యూత్ లీడర్ అబ్బూరి రామన్,తిమోతి, వెంకటయ్య,%వీజు్ఎ% నాగేశ్వరావు, కోటిరెడ్డి, సర్పంచ్లు బొగ్గుల వీరారెడ్డి, పెద్ద బుచ్చయ్య, బుర్రి బాబు,రామి రెడ్డి, ప్రసాద్, తోక వెంకయ్య,వీర బాబు,ఎర్రయ్య,తోగరు ఓంకార్,కొత్తపల్లి నరసింహా రావు, బత్తుల శ్రీను, వేములపల్లి శ్రీను, జేవీ రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మూడు జాంబు,నాగులవంచ రామారావు, గుగులోత్ కృష్ణవేల్పుల శివ,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆకస్మిక పర్యటన చేసిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): శనివారం నాడు, లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కురవి మండల పరిధిలోనీ బలపాల, గజతండా, మహబూబాబాద్ పట్టణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనంల ఆకస్మికంగా తనిఖీ చేశారు.లిబలపాలలోలి జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హైస్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్ ల సుందరీకరణ (చదువు) గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఐదు హెల్త్ సబ్ సెంటర్లు ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతినీ, అడిగి తెలుసుకున్నారు, వేసవికాలం దృశ్య ప్రతి సబ్ సెంటర్లు ద్వారా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద (ఓఆర్ఎస్) ప్యాకెట్లు కావలసిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రూపొందించిన త్రాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారం గుడ్లు, పాలు, నూనె, బాలామృతం, పప్పులు సమయానికి అందించాలన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనం, సఖి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు.నిరాధారణకు గురైన తల్లిదండ్రులు లేని పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునేందుకు వారి సంరక్షణ చూసుకునే విధంగా కేంద్రాలు పనిచేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కురవి తహసిల్దార్ యూ.సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వసతి గృహాల నిర్వాహకులు డి.లక్ష్మి, సుగుణ మనీషా కళ్యాణి తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగం ప ప్రజలకు అవగాహన చైతన్యం కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి ):ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్ల రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సిఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడానికి బీఆర్ఎస్ పార్టీ పిలుపుతో రైతు భరోసా నిరసన దీక్ష.

**రైతు నిరసన దీక్షలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**మాదిగలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ని బొంద పెట్టాలి.**

**సీఎం రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి వ్యతిరేకి. ప్రతి చోట సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకోండి.**



సత్తుపల్లి ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):లినిరసన దీక్షలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు గారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను కల్లూరులో సండ్ర వెంకట వీరయ్య గారి ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి, పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరావు గారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు పాల్గొన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. వర్షాకాలం లో వానలు పడకపోయినా మూడు సార్లు సాగు నీరు అందించి రైతులను ఆదుకుంది కెసిఆర్ హయంలో ప్రభుత్వం అని అన్నారు... రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు.

# సమస్యలు పరిష్కరించాలని మేయర్ కు వినతి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని బాలాజీ నగర్ కాలనీ వాసులు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి కాలనీ డ్రైనేజీ లైన్ లింక్, స్ట్రోం వాటర్ లైన్ అనుసంధానం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటరావు, వెంకటరామస్వామి, నాగేశ్వరావు, రామారావు, జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 6(వుదయం ప్రతినిధి) నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకునే కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు,మహదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న ఉన్నందున జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి వివిధ కుల సంఘ నాయకులు మరియు ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకోవడానికి మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు వివిధ గ్రామాల వారు మరియు మండల కేంద్రంలోని ప్రజా సంఘ నాయకులు కుల సంఘ నాయకులు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో అందరూ తప్పకుండా హాజరై జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకోడానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన గోషామహల్ నేతలు

గోషామహల్, ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆనంద్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మైనార్టీలను తీసుకెళ్లి మంత్రిని కలిసి రానున్న రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాట్ల విషయమై ఆయనతో చర్చించారు.

అలాగే నియోజకవర్గంలో వాక్స్ బోర్డుకు సంభందించిన స్మశానవాటికల భూములు కబ్జాకు గురవుతున్నాయని వివరించారు.

# ఉపాధి హామీ కూలీలకు అందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి”

**ఉపాధి కూలీలకు 12,000 జీవన భృతి కల్పించాలి బందెల వెంకయ్య**

**ఏ ఐ పి కె ఎం యస్ రాష్ట్ర నాయకులు డిమాండ్**

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పథకం ద్వారాపనులు చేసే వారి సంఖ్య జిల్లాలోనే గణనీయంగా ఉన్నదని,కరోనాకు ముందు జిల్లాలోనే 90 లక్షలకు పైగా పని దినాలను పూర్తి చేయగా, కరోనా సమయంలోనూ 60 లక్షలకు పైగా పని దినాలు పూర్తయ్యాయని అంతేగాక, రెండేళ్లుగా జిల్లాకు కేటాయిస్తున్న పని దినాల సంఖ్య తగ్గుతుందని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య అన్నారు .అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం బుర్ర మల్లయ్య అధ్యక్షతన సిపి ఐ(ఎంఎల్) మాస్ లైన్ గంగవరపు శ్రీనివాసరావు స్మారక భవన్లో జరిగింది. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య పాల్గొని అన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ఏడాది పని దినాల సంఖ్య భారీగా తగ్గిందని. 2022, 23 లో ప్రభుత్వం జిల్లాకు 54 . 42 లక్షల పని దినాలు లక్ష్యంగా చేయాలని పని కోసం ఎదురుచూస్తున్న కూలీల సంఖ్య జిల్లాలో భారీగా ఉంటుందని అన్నారు.

వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున మార్చి,ఏప్రిల్ నెలలో వీలైన పనులు పూర్తి చేయాలని, కూలీలు చేస్తున్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. 200రోజులు పనిదినాలు కల్పించి,కనీస వేతన చట్ట ప్రకారం రోజుకు రూ 600 రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో నీడకు టెంట్లు, మంచినీళ్లు, పారా, గడ్డపార, బొచ్చ,ప్రమాద ఇన్సూరెన్స్, పనిలో ప్రమాదానికి గురైన కూలీలకు హాజరు శాతంతో పాటు వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని శివలింగం అన్నారు.



12000 రూపాయల జీవన భృతిని తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీర్ల వెంకట అప్పారావు డివిజన్ నాయకులు అవీరేని వెంకయ్య జవ్వాజి రాంబాయిఅవిరేణి వెంకన్న కార్యదర్శి.అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) ఖమ్మం రూరల్ మండల కమిటీ. తదితరులు పాల్గొన్నారు

# మీసేవ నిర్వాహకులపై కన్నెర్ర చేసిన డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్, మీసేవ ఈ ఎం డి.



నర్సంపేట ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా నర్సంపేట కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో లో గల మీసేవ నిర్వాహకులపై అందిన ఫిర్యాదుల మేరకు నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా కార్మిక శాఖ కమిషనర్ రమేష్ బాబు, మీ సేవ ల ఈఎండి రాజకుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ ఆరు మండలాల్లో మీ సేవ కేంద్ర నిర్వాహకులు గ్రామ గ్రామాల్లో తమ ఏజెంట్లను నియమించుకొని కేంద్ర కార్మిక శాఖ ద్వారా మంజూరు చేయవలసిన కార్మిక నమోదు మీసేవ కేంద్రాలలో కాకుండా రాత్రి సమయాలలో గ్రామాలలో లాప్టాప్ లు పట్టుకొని కార్డులు నమోదు చేయడం జరుగుతుందనీ అంతే కాకుండా నర్సంపేట పరిది లోని ఇతర మీసేవ కేంద్రాలలో ఎవరైనా లేబర్ కార్డులు ఆన్లైన్ చేస్తే వారికి ఫోన్ చేసి మీరు లేబర్ కార్డులు ఆన్లైన్ చేయవద్దు అని బెదిరింపులకు పాల్పడుతున్నటువంటి విషయాలు మా దృష్టికి వచ్చాయని అలాగే కార్మిక శాఖ ద్వారా వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకునే వేసులుబాటు మీ సేవల ద్వారా ఆన్లైన్ చేయడానికి అనుమతినివ్వడంతో అట్టి దరఖాస్తుల ఆన్లైన్ కు ప్రభుత్వం వారు 38 రూపాయలు సేవా రుసుమును నిర్ణయించారు. కానీ డెలివరీ, మ్యారేజి, సహజ మరణం, వంటి దరఖాస్తులు ఆన్లైన్కు 500/- రూపాయల నుండి 800, వెయ్యి రూపాయల వరకు చార్జి చేస్తున్నారని, అంతేకాకుండా కార్మిక శాఖ అధికారులు మాకు చాలా దగ్గర ఆన్లైన్ చేసిన దరఖాస్తులు స్వయంగా అధికారులకు మేమే అందించి మీకు పైసలు పడే విధంగా చేస్తా అనే దళారులను నమ్మకూడదని కార్మికులు ఆన్లైన్ చేసిన దరఖాస్తులను నేరుగా కార్మిక శాఖ కార్యాలయాల్లోనే సమర్పించి కార్యాలయ సిబ్బంది చేత రసీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం, టీఆర్ఎస్ కె.వి అనుబంధ కార్మిక సంఘం ప్రతినిధి పాలడుగుల రమేష్, ఏఐఎఫ్టియు నుండి మోడం మల్లేశం వివిధ ప్రజా సంఘాల నాయకులు వృత్తి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మీసేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపీలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా





రామకృష్ణాపూర్ /ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ మున్సిపాలిలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ లోని 61వ బూతు అధ్యక్షులు బద్రి సతీష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం
వేముల సరస్వతి శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్ఆర్కే స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 58,70 భూత్ లో కళాధర్ రెడ్డి శక్తి కేంద్ర ఇన్చార్జి ఎస్ఆర్కే స్కూల్ 71, 72, 73 బూతులో టిఫిన్ బైటక్ నిర్వహించారు. రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రామకృష్ణాపూర్ ఇన్చార్జి మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్మూర్ల పోశం పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రధాని కావడం కోసం 400 పైగా ఎంపీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ లోని 35 బూతులలో ప్రతి బూతులలో 370 ఓట్లు వచ్చే విధంగా బూతు అధ్యక్షులు కష్టపడాలని అదేవిధంగా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన ఆకర్షితులై ప్రజలు దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ప్రతి బూతులోనూ భూతు అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రతిరోజు కలుస్తూ ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర్ చారి, కోటపల్లి మండల ఇన్చార్జి బంగారు వేణుగోపాల్, సీనియర్ నాయకులు ఠాగూర్ ధన్ సింగ్ ,దండు రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులువైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి జీడి ప్రభాకర్, నాయకులు జి రెడ్డి కళాధర్ రెడ్డి, ఓరుగంటి సాయి కృష్ణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంగారు ప్రసాద్, వరముని లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు గుండేటి శ్రీకాంత్, మామిడాల రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాసిపేట ఏప్రిల్ 6 (వుదయం విలేకరి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ సూచనల మేరకు కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు మండల ఇంచార్జ్ కేశవరెడ్డి సమక్షంలో ముత్యం పల్లి శక్తి కేంద్రం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు తదుపరి బూత్ అధ్యక్షులు కార్యకర్తల తో కలిసి టిఫిన్ బైఠక్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం శక్తి కేంద్రం ఇంచార్జ్ బాకీ కిరణ్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి బాలరాజు, పెద్దపల్లి శంకర్, నగరారపు ప్రసన్న, మండల నాయకులు విస్లవత్ సంపత్, మిశ్రం తిరుపతి, భూత్ అధ్యక్షులు సూత్రాల కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు



# ఏషియన్ పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ 'నియో భారత్ లాటెక్స్ పెయింట్' కు ప్రచారం

హైదరాబాద్, ఏప్రిల్ 6,2024: భారత్‌లో అగ్రగామిఏషియన్ పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ – 'నియో భారత్ లాటెక్స్ పెయింట్' కు ప్రచారం హైదరాబాద్, ఏప్రిల్ 5, 2024: భారత్‌లో అగ్రగామి పెయింట్, డెకార్ కంపెనీ ఏషియన్ పెయింట్స్ కొత్తగా లాంచ్ చేస్తున్న 'నియో భారత్ లాటెక్స్ పెయింట్'కు క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్‌తో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో తమ ఉనికిని పెంచుకోనుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్ అనేది ప్రత్యేకమైన పాలిమర్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ పెయింట్ అందమైన ఫినిష్, ఎక్కువ కవరేజ్, మెరుగైన వాషబులిటీని అందిస్తుంది. ఈ 'నియో భారత్ కోసం రూపొందించిన 'కలర్స్ ఆఫ్ ప్రోగ్రెస్' అనే ట్యాగ్‌లైన్ వలే.. ఉజ్వల భవిష్యత్తు కోసం వెతుకుతున్న లక్షలాది మంది భారతీయులకు ఆలంబనగా నిలిచి విజయాన్ని చేరుకొనే వారి ప్రస్థానానికి ఏషియన్ పెయింట్స్ తోడుగా ఉండేందుకు నిర్ణయించుకుంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్, ఎండీ, సీఈవో అమిత్ సింగల్ మాట్లాడుతూ నియో భారత్ లాటెక్స్ పెయింట్.. వినియోగదారుల అవసరాలను అనుగుణంగా ఉంటుందన్నారు. విరాట్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ విన్నూత్న బ్రాండ్‌కు కోహ్లీ అంబాసిడర్‌గా వచ్చి మాలో ఉత్సాహాన్ని పెంచుతున్నారని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం నవభారతపు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. కోహ్లి ప్రభావం ఈ వినూత్న ఉత్పత్తికి చక్కగా కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియో భారత్ పెయింట్ కేటగిరీని పునర్నిర్వచించడమే కాకుండా భారతదేశంలో పరిశ్రమ వృద్ధికి బాసటగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ మాట్లాడుతూ గొప్ప విలువలకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నానన్నారు. ఏషియన్ పెయింట్స్ కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, ఇది నాకు క్రికెట్ లాంటిదని తెలిపారు. ప్రతి భారతీయుడి ఇంట్లో భాగం కావడం వల్ల మన జీవితాలలో ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ఈ నవీన మార్పుల గమనంలో అడుగులు కలుపుతూ, ఏషియన్ పెయింట్స్ నియో భారత్ లాటెక్స్ పెయింట్‌ను ప్రారంభించడంలో భాగస్వామి అవుతున్నందుకు గౌరవంగా ఉందన్నారు. పెయింట్, డెకార్ కంపెనీ ఏషియన్ పెయింట్స్ కొత్తగా లాంచ్ చేస్తున్న 'నియో భారత్ లాటెక్స్ పెయింట్'కు క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్‌తో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో తమ ఉనికిని పెంచుకోనుంది. నియో భారత్ లాటెక్స్ పెయింట్ అనేది ప్రత్యేకమైన పాలిమర్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ పెయింట్ అందమైన ఫినిష్, ఎక్కువ కవరేజ్, మెరుగైన వాషబులిటీని అందిస్తుంది. ఈ 'నియో భారత్ కోసం రూపొందించిన 'కలర్స్ ఆఫ్ ప్రోగ్రెస్' అనే ట్యాగ్‌లైన్ వలే.. ఉజ్వల భవిష్యత్తు కోసం వెతుకుతున్న లక్షలాది మంది భారతీయులకు ఆలంబనగా నిలిచి విజయాన్ని చేరుకొనే వారి ప్రస్థానానికి ఏషియన్ పెయింట్స్ తోడుగా ఉండేందుకు నిర్ణయించుకుంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్, ఎండీ, సీఈవో అమిత్ సింగల్ మాట్లాడుతూ నియో భారత్ లాటెక్స్ పెయింట్.. వినియోగదారుల అవసరాలను అనుగుణంగా ఉంటుందన్నారు. విరాట్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ విన్నూత్న బ్రాండ్‌కు కోహ్లీ అంబాసిడర్‌గా వచ్చి మాలో ఉత్సాహాన్ని పెంచుతున్నారని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం నవభారతపు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. కోహ్లి ప్రభావం ఈ వినూత్న ఉత్పత్తికి చక్కగా కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియో భారత్ పెయింట్ కేటగిరీని పునర్నిర్వచించడమే కాకుండా భారతదేశంలో పరిశ్రమ వృద్ధికి బాసటగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ మాట్లాడుతూ గొప్ప విలువలకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నానన్నారు. ఏషియన్ పెయింట్స్ కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, ఇది నాకు క్రికెట్ లాంటిదని తెలిపారు. ప్రతి భారతీయుడి ఇంట్లో భాగం కావడం వల్ల మన జీవితాలలో ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ఈ నవీన మార్పుల గమనంలో అడుగులు కలుపుతూ, ఏషియన్ పెయింట్స్ నియో భారత్ లాటెక్స్ పెయింట్‌ను ప్రారంభించడంలో భాగస్వామి అవుతున్నందుకు గౌరవంగా ఉందన్నారు.




# ఉపాధి హామీ కూలీలకు వేతనం వచ్చేలా పని కల్పించాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 06( వుదయం ప్రతినిధి)ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస వేతనం వచ్చేలా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఊట్కూరు మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా పని కల్పించి కూలీలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పనులను ప్రణాళిక ప్రకారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పనులకు వచ్చే కూలీల పేర్లను మస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. గత వారం కిందట ఎంత పని చేశారని, ఎంత కూలీ పడిందని కూలీలను అడిగారు. ఉపాధి కూలీలకు పని చేసే చోటా త్రాగునీరు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. వరి ధాన్యం నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఊట్కూర్ కు వెళ్లే దారిలో ఇరువైపుల గల రెండు రైస్ మిల్లులను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బిజెపి 44 ఆవిర్భావ దినోత్సవం



వెల్దండ ఏప్రిల్ 5 ( వు ద యం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నా సందర్భంగా బిజెపి మండల కార్యాలయం వద్ద బిజెపి మండల అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి భూతు అధ్యక్షులు వెంకటేష్ బిజెపి జెండా ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో కల్వకుర్తినియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాస్ చారి సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్ తాటికొండ కృష్ణారెడ్డి తంబాలు. మట్ట విష్ణు పాండురంగ చారి చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి శశిధర్ రెడ్డి కృష్ణ గంగపురం పాండు పెద్దయ్య కొండల్ కోటి యాదగిరి కుమార్ సైదులు గిల్వయ్య కొండల్ పర్వతాలు దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రేవెల్లి రాజు వెంకటేష్ అనిల్ రమేష్ మనీష్ పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### చీఫ్ సూపర్డెంట్ తుమ్మల లక్ష్మారెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గుండేటి యోగేశ్వర్

మంచిర్యాల ఏప్రిల్ 06వు దయం :కోటపల్లి మండల కేంద్రం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కోటపల్లి మండలం కేంద్రంలోనీ తెలంగాణ మోడల్ హై స్కూల్ లోని పరీక్ష కేంద్రంలో నిర్వహించే ప్రవేశ పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ తుమ్మల లక్ష్మారెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గుండేటి యోగేశ్వర్ తెలిపారు. ఉదయం 10 గం.లకు ఆరో తరగతి మధ్యాహ్నం 2గం.లకు 7,8 ,9, 10 తరగతి వారికి పరీక్ష నిర్వహించబడును. అభ్యర్థులు నిర్ణీత సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రం చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్ష కేంద్రంలో వైద్య సహాయం త్రాగునీటి వసతి పోలీస్ నిగా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని ఉంటుందని తెలిపారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన హనుమండ్ల బాలాజీ బైక్ పై నుండి పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు విఠల్ రవీందర్ రెడ్డి బోయినిపల్లి సత్యంరావు ద్యాగ గంగాధర్ చిట్టిబాబు మాజీ ఎంపిటీసీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు



# మాస్ లైన్ మండల కార్యాలయం శంకుస్థాపన చేసిన గుమ్మడి

వైరా ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయం కు అమరుడు గండి యాదన్న భవన్ గా నామకరణ చేసి శనివారం నాడు మండల కేంద్రంలో ఆఫీస్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని కార్యాలయ స్థలంలో ఎర్రజెండాని ఆవిష్కరించి కార్యాలయానికి యాదన్న స్మారక భవన్ గా పేరు నామకరణం చేశారు .ఈ సందర్భంగా గుమ్మడి నరసన్న మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేకమందికి అండదండగా ఉన్నారని ఆయన స్మారకంగా ఆఫీస్ నిర్మాణం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు . ప్రజ సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్ కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాలు కు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రజల తరఫున నిజాయితీగా పోరాడేందుకు ఇవాళ కమ్యూనిస్టుల అవసరమని ఇలాంటి కమ్యూనిస్టులకు ఒక కేంద్రం కూడా అవసరమని ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అణువుగా మారాలని ఈ బిల్లింగ్ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ యాదన్నస్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పని చేశాడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరఫున పనిచేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ నాయని రాజు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ శివలింగం జాటోత్ కృష్ణ గుమ్మడి సందీప్ రాకేష్ వడ్డే వెంకటేశ్వర్లు తేజ నాయక్ సత్తిరెడ్డి వీరన్న గుమ్మడి సరోజిని సత్తిరెడ్డి నాగేశ్వరరావు యాకోబు షావలి యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సమావేశం పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత

కమలాపూర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) హన్మకొండ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వివో చైర్ పర్సన్ లకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడినది కమలాపూర్ ఎంపీడీవో బాబు మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయుటకు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 5 జారీ చేయడం జరిగింది. దీని ద్వారా గుణాత్మక విద్య సాధించుటకు పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధిలో ఎస్ హెచ్ జి మరియు ఏ ఎల్ ఎఫ్ భాగస్వామ్యం చేయడం ద్వారా గుణాత్మక విద్య సాధించే లక్ష్యం సహకారం అవుతుందని ఎంపీడీవో గుండె బాబు అన్నారు మండల విద్యాధికారి రామ కిషన్ రాజు మాట్లాడుతూ పాఠశాల పర్యవేక్షణ, మౌలిక వస్తువుల కల్పన , విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం, పాఠశాల పరిశుభ్రత మొదలగు కార్యక్రమాలను పాఠశాలలో ఈ కమిటీలు చేపట్టడం ద్వారా జరుగుతుందని తెలిపినారు.
తరగతి గదులకు చిన్నపాటి మరమ్మతులు,
త్రాగు నీటి వసతి కల్పించుట తరగతి గదులకు మేజర్ రిపేరు పాఠశాలలో ఉన్న ప్రస్తుత మరుగుదొడ్ల రిపేరు తరగతి గదిలో విద్యుదీకరణ
బాలికల మరుగుదొడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కలెక్టర్ గారు పాఠశాలకు సంబంధించి పనులకు యుడైస్ లో పేర్కొన్న విధముగా అవసరమైన నిధులను జిల్లా సమఖ్యాలకు మంజూరు చేసినారు జిల్లా కలెక్టర్ గారు సాంకేతిక నిపుణుల బృందాన్ని ఎంపిక చేసి వారి ద్వారా ఈ పనులు నిర్వహిస్తారని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు,
పాఠశాలల వివో చైర్పర్సన్లు, ఏఈలు ఏపీఎం, సూపర్వైజర్లు, సీఆర్పీలు ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఎంపీడీవో సిబ్బంది మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మున్సిపల్ కార్మికులకు బకాయి జీతాలు పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే ఇవ్వాలనీ కమిషనర్ కు వినతిపత్రం



గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి)గద్వాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు, ఎలక్ట్రిషన్ వర్కర్లు, వాటర్ వర్కర్లు, ఆఫీస్ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,, ఉగాది పండుగ ఉన్నందున మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని బకాయి ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే జమ చేయాలని, వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులతో ఒక పూటనే పని చేయించాలని, సబ్బులు, నూనెలు, డ్రస్సులు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎం రాజేష్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. కమిషనర్ స్పందిస్తూ రెండు నెలల జీతాలు వెంటనే ఇస్తామని రెండు నెలల పిఎఫ్, ఒక నెల ఈఎస్ఐ, జమ చేస్తామని మిగిలిన పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు విడతల వారిగా జమ చేస్తామని ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులతో ఒక పూట పని చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ .వెంకటస్వామి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ, సభ్యులు రవి, రాము, బాలరాజు, జవాన్ పాండు, తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ నిరుద్యోగులకు అడ్డాగా మల్కాజ్గిరి....

- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై ధ్వజమెత్తిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి.
- ఈటెల, పట్నం సునీత పదవుల కోసంమే రాజకీయాలు.
- పార్టీ మారింది మేయర్, కార్పొరేటర్లు, క్యాడర్ కాదు.
- ఓటర్లు బిఆర్ఎస్ పార్టీకే ఫిక్స్ అయి ఉన్నారు.







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ రాబోయే 35 రోజులు మనకు ఎంతో కీలకమని గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి నాయకుడు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు వివరించాలన్నారు. రెండు జాతీయ పార్టీలు ప్రజల బాగోగులు పట్టించుకోవని వారు ఏ పనిచేయాలన్నా ఢిల్లీ నుంచి ఆదేశాలు రావాలన్నారు. రాష్ట్రాల అభివృద్ధి జాతీయ పార్టీలతోనే వేగవంతంగా జరుగుతుందని దీనికి నిదర్శనం గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్దే సాక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడు కూలుతాయో తెలియదన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బురద మయమైన రోడ్లు, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అస్తవ్యస్తంగా ఉండేదని గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే వివేకానంద గారు 6000 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పుడు కత్బుల్లాపూర్ అంటే అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు మేకల వెంకటేశం, బాలాజీ నాయక్, ఆగం రాజు, కాసాని సుధాకర్, రాఘవేందర్ రావు, రవి కిరణ్, రజిత రవికాంత్, జ్యోతి నరసింహారెడ్డి, బొర్ర దేవి చందు, శనిగల ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, పైడి మాధవి, కొలన్ సునీల్ రెడ్డి, విజయలక్ష్మీ సుబ్బారావు, కో-ఆప్షన్ సభ్యులు వీరేష్, చంద్రగిరి జ్యోతి సతీష్, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజషన్ సెక్రటరీ సాంబ శివరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జస్వంత్, నాగేష్, బొబ్బ శ్రీనివాస్, శ్రీకర్ గుప్తా, నరసింహ రాజు, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కొండా వేణుగోపాల్, మధుసూదన్, మురళి యాదవ్, రామకృష్ణ, కదరయ్య, కొలన్ సత్తిరెడ్డి, విజయ్ కుమార్, రవీంద్రబాబు, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి, అశోక్, ముత్యాలు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, షేక్ ఖాన్, నబీ, సలీం, కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకురాలు నర్మదా, స్వర్ణ, రోహిణ, యాదగిరి, డి. స్వామి, అజయ్ వర్మ, దివాకర్ రెడ్డి, చంద్రయ్య, యూత్ నాయకులు ఆనంద్ రెడ్డి, కే.క్రిష్ణ, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దవాత్-ఏ-ఇఫ్తార్ లో స్టాఫ్ రిపోర్టర్ ఇసాక్





మంగపేట, ఏప్రిల్ 6, టవు దయం ప్రతినిధి ) దావత్ ఏ ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతిగా నిలుస్తాయని మలుగు జిల్లా ఉదయం స్టాఫ్ రిపోర్టర్ ఇసాక్ అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మంగపేట మండలం పరిధిలో లో ఇసాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు ముఖ్య అతిథులు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇషాక్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దెట్కువ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఇషాక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దావూద్ రఫీ అష్రఫ్ అలీ అజ్మీర్ భాషా భాయ్ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్...

-ప్రాణాలైనా వదులుకుంటా కానీ పార్టీ మారను...

-రైతు దీక్ష కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు రైతులకు ఇచ్చిన ఒక్క మాట కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేక పోయిందన్నారు రైతులకు తక్షణమే రైతు రుణమాఫీ పంట నష్టపరిహారం వరి పంటకు 500 రూపాయల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం పూట క్రికెట్ మ్యాచ్ చూడడం తప్పులేదు కానీ రైతుల గురించి కూడా పట్టించుకోండంటూ మండిపడ్డారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కలకలలాడిన చెరువులు కుంటలు కాలువలు నేడు వెలగలబోతున్నాయన్నారు అయితే కొంతమంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి చేరుతున్నారన్న ప్రచారంపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన ప్రాణాలైనా వదులుకుంటా కానీ పార్టీ మాత్రం వదలని కరాకండిగా తీర్చి చెప్పారు అనంతరం రైతులు ఎవరు అధైర్య పడవద్దు ఆత్మహత్యలు చేసుకోవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## డీకే అరుణ గెలుపుకు సైనికుల్లా పని చేయాలి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 06( వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిజెపి అభ్యర్థి డికే అరుణమ్మ గెలుపు కొరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు 15వార్డ్ సుభాష్ రోడ్ లో టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో బూత్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతకు ముందు వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ప్రధాని మోది అని కేంద్రంలో మోది ప్రభుత్వం వల్లే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తికేంద్ర ఇంచార్జ్ సత్యనారాయణ ,గోవింద్ గేరి లక్ష్మి కాంత్, బూత్ అధ్యక్షులు గోపాల్, వార్డ్ ప్రధాన కార్యదర్శి రేణుఖ, కృష్ణ గౌడ్, కొనంగేరి రాములు ,మన్నే రామకృష్ణ, ఉమాపతి ,నరేష్ తదితరులు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కళామంచ్ సింగిడి - 2024 పోస్టర్ ఆవిష్కరణ.

నర్సంపేట ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని జయముఖి ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ - రాష్ట్రీయ కళామంచ్ సింగిడి అనే పేరుతో రాష్ట్రస్థాయి సంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా సింగిడి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తను మాట్లాడుతూ ఏబీవీపీ అంటే కేవలం ధర్నాలు రాస్తారోకోలనే కాకుండా విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు రాణించే విధంగా, కళా నైపుణ్యాలు ఉన్న బయటకు రాని విద్యార్థులను సాయం చేయు విధంగా ఏబీవీపీ రాష్ట్రీయ కళామంచ్ సింగిడి అనే పేరుతో రాష్ట్రస్థాయి సంస్కృతిక పోటీలు నిర్వహిస్తుందని ప్రతి విద్యార్థి ఈ పోటీలలో పాల్గొనాలని వారి కళా నైపుణ్యాలను ప్రదర్శించాలని కోరారు. ఈ సంస్కృతిక పోటీలలో శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, యువ కవి సమ్మేళనం, శాస్త్రీయ గీతాలు, జానపద గీతాలు, రంగోలి, ఏకపాత్రాభినయం, సాంప్రదాయ వస్త్రాలంకరణ, లఘు చిత్రం, డప్పు మరియు శిల్పకళా వంటి అంశాలు ఉంటాయని ఈ అంశాలలో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబర్చాలని విద్యార్థులను కోరారు.



ఈ కార్యక్రమాల్లో ప్రతి కలశాల విద్యార్థి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రాజేష్, విఘ్నేష్, శ్రీకాంత్, అరవింద్, రాకేశ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ఉద్యోగాల నియామకాలకు నోటిఫికేషన్

గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ ప్రభుత్వ వైద్య కళాశాల/ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్స్, ట్యూటర్ లుగా ఉద్యోగాల నియామకం కొరకు తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు జిల్లా సెలక్షన్ కమిటీ నోటిఫికేషన్ విడుదల చేసినది. ఇందులో భాగంగా, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న 7 ట్యూటర్, 22 సీనియర్ రెసిడెంట్స్ పోస్టుల భర్తీకి వాక్-ఇన్- ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసిన వారికి తాత్కాలిక నియామకం క్రింద గౌరవ వేతనం చెల్లించనున్నది. 31.03.2025 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో తాత్కాలికంగా నియమించ నున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎంపికైన సీనియర్ రెసిడెంట్ కు నెలకు రూ. 92,575/-, ట్యూటర్ కు రూ. 57,700/- గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుంది. జిల్లాలో ఖాళీగా ఉన్న 2 అనాటమీ, 2 ఫిజియాలజి, 2 బయో కెమిస్ట్రీ, 1 ట్యూటర్ పోస్టులకు, 1 అనాటమీ, 1 ఫిజియాలజి,1 బయో-కెమిస్ట్రీ, 1 ఫార్మకాలజీ, 1 పాథాలజీ ,1 మైక్రోబయాలజీ, 1 ఫోరెన్సిక్ మెడిసిన్, 1 కమ్యూనిటీ మెడిసిన్, 2 జనరల్ మెడిసిన్, 2 జెనెరల్ సర్జరీ, 1 సైకియాట్రి, 1 పీడియాట్రిక్స్, 1 ఆర్థోపెడిక్స్, 1 ఈ.ఎన్.టి, 1 ఆప్తమలజి, 1 ఓ.బి.జి, 1 రేడియో డయాగ్నోసిస్, 2 అనస్థీషియా, 1 డి.వి.ఎల్ సీనియర్ రెసిడెంట్స్ కాంట్రాక్ట్ పోస్టులకు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు గాను ఈ నెల 10 వ తేదీన జోగులాంబ గద్వాల్ ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ లో ఉదయం వాక్-ఇన్- ఇంటర్వ్యూ నేరుగా నిర్వహించడం జరగనుంది. సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఎంబీబీఎస్తో పాటు ఎండీ/ఎంఎస్/డీఎన్బీ , ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్ అర్హత కలిగి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయంలో దరఖాస్తుతో పాటు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ సర్టిఫికెట్లను కచ్చితంగా తీసుకొని రావలసి ఉంటుంది. ట్యూటర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయస్సు తప్పని సరిగా 31.03.2024 నాటికి 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలని , స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. నిబంధనల మేరకు అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెలక్షన్ కమిటీ తెలిపినది.

## జగన్ కులానికి పదవులు, పెత్తనం.. క్రిస్టియన్ లకు మొండి చేయి

### జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్



గుంటూరు ఏప్రిల్ 6 : అన్ని వర్గాల కంటే క్రైస్తవ సమాజానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఘోరమైన అన్యాయం చేశారని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ మోసిగంటి ఆరోపించారు. ఈనెల ఏప్రిల్ 2 నుంచి ముగ్గురు నూతన రాజ్యసభ ఎంపీలు సభ్యత్వంతో, వైఎస్ఆర్ సిపి రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ సాధించింది, 11 ఎంపీలుకి, 11 ఎంపీలు వైయస్సార్సీపి వసమైనవి, కానీ జగన్ గారు క్రైస్తవుడు, క్రైస్తవులకు ఎక్కువ చేస్తున్నాడు అనుకుంటారు, వైఎస్ఆర్ సిపిలో పదవులు, పెత్తనం రెడ్లకి, పేదలకును పథకాలకి పరిమతం చేసి జగన్ మోసం చేసారని అన్నారు. సొంత మతంకి మొండి చేయి, దీనికి నిదర్శనం 11 రాజ్యసభ ఎంపీలలో, ఐదుగురు రెడ్డి సామాజిక వర్గం సంబంధించిన వారు, ఒక్కటి కూడా క్రైస్తవులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాగే 48 ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా నలుగురు ముస్లిం వర్గానికి ఇస్తే, ఒక్కటి కూడా క్రైస్తవ సమాజానికి ఇవ్వలేదు, మన పక్కనే ఉన్న చిన్న రాష్ట్రమైన తెలంగాణలో కూడా ఒక ఎమ్మెల్సీని క్రైస్తవులకు గత ప్రభుత్వం కేటాయించింది. జగన్ ఇవ్వక పోగా, షెడ్యూల్ కులాల వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి, క్రైస్తవ మైనారిటీకి ఇచ్చినట్టు జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారని అని విమర్శించారు. క్రైస్తవులంటే ఒక్క షెడ్యూల్ కులాల వారే కాదని, ఏ కులాల వారైనా ఏసుప్రభుని నమ్మి, చర్చికి వెళ్తూ, రాజ్యాంగ ప్రకారం క్రైస్తవుడుగా నమోదు చేసుకుంటే వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు వస్తారని. షెడ్యూల్ కులాల వారు చర్చికి వెళ్తూ, క్రైస్తవ పేరు ఉన్నప్పటికీ, వారు బహిరంగంగా క్రైస్తవుడుగా డిక్లేర్ చేసుకోకపోతే, వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు రారని, ఎస్సీ షెడ్యూల్ కులాల కోటలోనే ఉంటారని , ఈ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి గారు క్రైస్తవులను పుచ్చారని వాపోయారు, ఒక వ్యక్తిని షెడ్యూల్ క్యాస్ట్ కోటాలోను, క్రైస్తవ మైనారిటీలోను ఎలా చూపిస్తారని జోసెఫ్ మోసిగంటి ప్రశ్నించారు. రాజ్యాంగం లోని 1950 షెడ్యూల్ క్యాస్ట్ ఆర్డర్ ప్రకారం భారతదేశంలో ఒక్క షెడ్యూల్ కులాల వారు ఏసుప్రభు నమ్మితే వారుకున్న 15 శాతం షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వేషన్ పోతుంది, ఒక శాతం రిజర్వేషన్ వున్న బీసిసి క్యాటగిరి లోకి వెళ్ళిపోతారు, ఇది ఒక అన్యాయం. ఆ అన్యాయం భరించి షెడ్యూల్ కులాల వారు రిజర్వేషన్ వదులుకుని బీసిసి క్రైస్తవులుగా ఉంటే, జగన్ గారు, ఎస్సిలకు ఇచ్చి, క్రైస్తవులకు ఇచ్చినట్టుగా చూపించి క్రైస్తవలకు అన్యాయం చేసారు. నామినేటెడ్ పదవుల విషయం లో క్రైస్తవులైన బీసిసిలని బీసీల కోటా కింద న్యాయం చేయలేదు, క్రైస్తవ మైనారిటీ కోటా కింద న్యాయం చేయ లేదు. ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని జగన్ జాన్ వెస్లీ ఎస్సిమాల వర్గానికి ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి గారు 18 ఎమ్మెల్సీల ఖాళీలకు అభ్యర్థులను నియమిస్తూ, నా ఎస్సీలకు, బీసీలకు, మైనారిటీలకు సమన్యాయం చేశాను అని మాట్లాడారని, దాన్లో ముస్లింలు లేరని, క్రైస్తవ పేర్లు ఉన్నాయని కానీ వారు క్రైస్తవులుగా డిక్లేర్ చేసుకోలేదని, ఒకాయన బొమ్మి ఇజ్రాయిల్, ఎస్సీ మాదిగ సామాజిక వర్గం, ఇంకొకరు చంద్రగిరి యేసు రత్నం, ఆయన వడ్డెర సామాజిక వర్గం, కానీ వారి పేర్లు మాత్రమే క్రైస్తవ పేర్లని, క్రైస్తవ సమాజ పక్షంగా వారేమి లేరని , ఇజ్రాయిల్, యేసు రత్నం మాట్లాడుతూ వారి స్పీచెస్ లో వారు, వారి సామాజిక వర్గాన్ని ప్రస్తావించారు గాని, క్రైస్తవ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్ప లేదని అయినా జగన్ గారు వారిని క్రైస్తవ మైనారిటీ కింద ఇచ్చినట్టు చెప్పటం, క్రైస్తవులను పుచ్చటమేనని ప్రొఫెసర్ జోసెఫ్ అన్నారు. 48 ఎమ్మెల్సీ స్థానాలలో, నాలుగు ఎమ్మెల్సీ ముస్లిం వర్గానికి ఇచ్చారు , 11 రాజ్య సభ స్థానాలలో, ఐదు రాజ్య సభ స్థానాలు రెడ్లకు ఇచ్చారు, ఒక్క స్థానం కూడా క్రైస్తవులకు ఇవ్వలేదు. రాజ్యాంగం ప్రకారం మైనారిటీస్ గా క్రిస్టియన్, ముస్లిం, సిక్, బుద్దిస్ట్, జురాస్టియన్ అయితే, ఒక్క ముస్లిం వర్గానినే మైనారిటీ గా చూస్తున్నారు. భారతదేశ రాజ్యాంగం క్రైస్తవులను మైనార్టీలుగా గుర్తిస్తే, జగన్ గారు క్రైస్తవలను ఆంధ్ర రాష్ట్రంలో మైనారిటీగా గుర్తించలేదన్నారు. సుమారు రెడ్లు 70 శాతం వైసీపీ కి ఓట్లు వేస్తే, సుమారు 25 శాతం ఉన్న క్రైస్తవ సమాజాం, జగన్ గారిని ఓన్ చేసుకుని 98% ఓట్లేసిన క్రైస్తవుల పట్ల, కృతజ్ఞత లేకుండా, జగన్ మోసం చేశారని, రాష్ట్రం మొత్తాన్ని నలుగురు రెడ్లకు పంచి ఇచ్చారని సజ్జల, వై వి సుబ్బా రెడ్డి, విజయ సాయిరెడ్డి ,పెద్ది రెడ్డి రామ చంద్ర రెడ్డి, దీనిని క్రైస్తవ సమాజాం గుర్తించి, ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ జోసెఫ్ కోరారు.

## పేను( లైస్) చికిత్స పరిష్కారాల గురించి అవగాహన




గుంటూరు, ఏప్రిల్ 5, 2024: దాదాపు 50 సంవత్సరాలకు పైగా బలమైన వారసత్వంతో, విశ్వసనీయమైన పేను చికిత్స బ్రాండ్ గా గుర్తింపు పొందిన మెడికర్ ( Mediker ) , పిల్లలలో పేను సమస్యపై ఒక సమావేశాన్ని నిర్వహించింది. తమ హెయిర్ హైజీన్ మిషన్తో చర్చ ను నిర్వహించటం లో భాగంగా , ఏపీ %ు% తెలంగాణా రాష్ట్రాల్లోని పిల్లలకు సాధారణ లక్షణాలు, నివారణ చర్యలు మరియు పేనులను తొలగించడానికి సమర్థవంతమైన పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది. ఐఎంఆర్బి నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం, ప్రతి సంవత్సరం ప్రతి 3 లో ఒకరు లేదా 37% కంటే ఎక్కువ కుటుంబాలను పేను లు ప్రభావితం చేస్తున్నాయి. నేడు చాలా గృహాలు పేను దువ్వెనలను ఉపయోగిస్తున్నాయి. అయినప్పటికీ, సాంప్రదాయ పేను దువ్వెన పెద్ద పేనులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది, చిన్న పేనులను వదిలివేస్తుంది, ఇది పునరావృత సమస్యకు దారితీస్తుంది. మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీమతి సోమశ్రీ బోస్ అవస్తి మాట్లాడుతూ, "ఒక బ్రాండ్గా, వినియోగదారులకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొబ్బరి %ు% వేప యొక్క 100% సహజ యాక్టివ్లతో పిల్లల కోసం తీర్చిదిద్దిన సురక్షితమైన షాంపూతో కేవలం నాలుగు వారాలలో పేను తొలగింపును సౌకర్యవంతముగా మార్చింది. హెయిర్ హైజీన్ మిషన్ ద్వారా, మెడికర్ 300 పాఠశాలలు మరియు 3.5 లక్షల మందికి పైగా పిల్లలకు పేను సమస్యను ఎదుర్కోవడంలో అవసరమైన జ్ఞానం అందించింది. దేశవ్యాప్తంగా ఈ మిషన్ ను విస్తరించడం ద్వారా మా వినియోగదారులతో లోతైన బంధాన్ని నిర్మించడానికి మేము పని చేస్తూనే ఉంటాము" అని అన్నారు. ఈ సెషన్లో డాక్టర్ అమూల్య మైసూర్, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ %ు% డెవలప్మెంట్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ "తలలో పేనులు ఉండటం సాధారణమైనప్పటికీ, తరచుగా గుర్తించబడవు లేదా తప్పుగా గుర్తించబడవచ్చు, ఇది బాధిత పిల్లలకు దీర్ఘకాలిక అసౌకర్యం , సంభావ్య సమస్యలకు దారితీస్తుంది. వేప మరియు కొబ్బరి వంటి సహజ పదార్థాలు పేను సమస్యను పరిష్కరించడంలో ప్రభావవంతంగా ఉంటాయి" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులలో ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను బ్రాండ్ చూసింది. పాఠశాల పిల్లల సృజనాత్మకతను వెలికితీసేలా డ్రాయింగ్ పోటీని కూడా నిర్వహించింది, ఇందులో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొనడం జరిగింది. 1968లో ప్రారంభించబడిన మెడికర్ దేశం విశ్వసించే బ్రాండ్ గా మారింది. ఇది "పిల్లలకు సేఫ్" అని వైద్యపరంగా పరీక్షించబడింది . వాష్-ఆఫ్ షాంపూ ఫార్మాట్ (సాచెట్లు %ు% బాటిల్) లో అందుబాటులో ఉంటుంది.

# డి ఆర్ డిఎ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



అందోల్ ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని కాయిదంపల్లి, సీతానగర్, రాంపూర్, గడి పెద్దాపూర్, గ్రామాలలో శనివారం డి ఆర్ డిఎ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగింది.ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ నాణ్యత గల వడ్లను మద్దతు ధర క్వింటాలకు Rs .2203/- చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు.రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిసిలు బాబురావు, బేతయ్య, అబెద్, సత్యనారాయణ మండల సమాఖ్య అకౌంటెంట్ పద్మ , మహిళా సంఘాల అధ్యక్షురాలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, సిఏలు గ్రామాలకు సంబంధించిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు.



లక్షెట్టిపేట ఏప్రిల్ 6: ( వుదయం విలేకరి ):భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వెంకట్రావుపేట గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది .అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు బొప్పు కిషన్ గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలవడం లక్ష్యంగా ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త పనిచేయాలని రానున్న కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి యొక్క నేతృత్వంలో భారతదేశాన్ని విశ్వ గురువుగా రూపొందించే కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాలుపంచుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల ఇన్చార్జి శ్రీ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట సతీష్ కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు తగరపు గంగన్న , సీనియర్ నాయకులు కాంద్రపువంశీ ,బూత్ అధ్యక్షులు దావనపల్లి మల్లేష్, బోడకుంటి నర్సయ్య, కార్యకర్తలు దావనపల్లి సతీష్, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కేడీసీసీ చైర్మన్ నరేష్ రెడ్డి చౌలమద్ది మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి అతని అనుచరులు...

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ వెల్లుల్ల రోడ్లో గల జువ్వాడి నర్సింగరావు భవన్లో మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కేడీసీసీ చైర్మన్ నరేష్ రెడ్డి అతని అనుచర వర్గం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అలాగే చౌలమద్ది గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి అతని అనుచరులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతోపాటు కేడీసీసీ చైర్మన్ నరేష్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి తోపాటు సుమారు 200 మంది పాల్గొన్నారు

# తుక్కుగూడ జనజాతర బహిరంగసభ వెళ్లే బస్సు ర్యాలీ

## ప్రారంభించిన జిన్నారం ఎంపిపి రవీందర్ గౌడ్



జిన్నారం మండలం,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): వివిధ గ్రామల నుండి తుక్కుగూడలో జరగనున్న జన జాతర భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని ఎంపిపి రవీందర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొడకంచి గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.

మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ జెండా కింద ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ రమేష్ ,రాజు గౌడ్, సత్యనారాయణ ,మహేందర్ రెడ్డి ,నర్సింగ్ రావు, భూమని వెంకటేష్ , గంగు రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర రాజీవ్ గాంధీ సభ



గుమ్మడిదల మండలం ,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): గుమ్మడిదల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి అలాగే మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అలాగే టి పి సి సి కార్యదర్శి సోమన్న గారిరవీందర్ రెడ్డి మరియు గుమ్మడిదల మండల నాయకులు గుమ్మడిదల మాజీ సర్పంచ్ మండలి తులసి దాసు మరియు జిల్లా యువ నాయకులు మాజీ గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ఎం నరేందర్ రెడ్డి గుమ్మడిదల మండల ముఖ్య నాయకులు చిన్న పావను రామా గౌడ్ ఆకుల ఆంజనేయులు తుడుం శ్రీను మేకల యాదగిరి అతినారం రాము కలకంటి రాజి రెడ్డి పోచుగారి శ్రవణ్ రెడ్డి కొత్త సుధాకర్ నరేష్ కృష్ణ ప్రభాకర్ రెడ్డి సుమన్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు అండగా మై హోమ్ ఇండస్ట్రీస్ రెండు లక్షల 16 వేల ఆర్థిక సహాయం అందజేత



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి):కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి లో భాగంగా మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు మై హోమ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు పేరు మీదప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మేళ్లచెరువు ,కందిబండ, చింతలపాలెం,రేవూరు ,మఠంపల్లి ,చౌటపల్లి ,రఘునాథపాలెం, తొగ్రాయి, గణపవరం గుడిబండ మరియు కేజిబివి మేళ్లచెరువు, మఠంపల్లి మొత్తం 12 ప్రభుత్వ పాఠశాలల నందు 10 వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన 36 మంది విద్యార్థిని ,విద్యార్థులకు రెండు లక్షల 16 వేల రూపాయలు స్కాలర్షిప్ అవార్డ్స్ పంపిణీ చేసింది. ఈ మెర్టోరియస్ మహా స్కాలర్షిప్ అవార్డ్స్ లను కింద

ప్రథమ అవార్డు %=ం%.8000/- ద్వితీయ అవార్డు %=ం%.6000/- తృతీయ అవార్డు కింద %=ం%.4000/- రూపాయలు చెక్ తో పాటు సర్టిఫికెట్ సంస్థ యూనిట్ హెడ్ మరియు ప్రెసిడెంట్ వర్క్స్ శ్రీనివాసరావు విద్యార్థులకు అందచేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై గ్రూప్ చైర్మన్ గారి 60 వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థి విద్యార్థులకు ప్రోత్సహించేందుకు డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు మెరి టోరియస్ మహా స్కాలర్షిప్ అవార్డ్స్ ఇస్తున్నట్లు తెలిపారు.

పేదరికం లో పుట్టిన ఎందరో గొప్పగా చదువు కొని ఉన్నత స్థాయి కి చేరారు అని, వారిని ఆదర్శం గా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలి అని అయన అన్నారు.

విద్యార్థులకి జీవితంలో ఇంటర్ విద్యా గొప్ప టర్నింగ్ పాయింట్ అని చాలా జాగ్రత్తగా ఆలోచన చేసి అడుగులు వేసి ఉపాధ్యాయులు, తల్లితండ్రుల యొక్క సూచనలు పాటిస్తూ చెడు వ్యసనాలకు బానిస కాకుండా గొప్ప చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకొని వారి తల్లి తండ్రులకు, పుట్టిన ఊరు కి గొప్ప గుర్తింపు తీసుకొని రావాలి అని విద్యార్థులకు అన్నారు. ఇటువంటి అవార్డ్స్ విద్యార్థుల లో స్ఫూర్తి ని నింపుతాయి అని అయన అన్నారు.

మహా స్కాలర్స్ ఉపకార వేతనాలు గత పది సంవత్సరాలుగా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు నిరుపేద విద్యార్థి విద్యార్థులకు మహా సిమెంట్స్ యాజమాన్యం అన్నివేళలా సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మహా స్కాలర్షిప్ తమకు ఎంతగానో ప్రోత్స హాన్ని ఇస్తున్నాయి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రతి సంవత్సరం తమ ప్రతిభను గుర్తించి స్కాలర్షిప్ లు అందజేస్తున్న మహా సిమెంట్స్ యజమాన్యాని ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, తల్లి తండ్రులు, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, అడ్వైసర్ జగన్నాథ రావు, ఎజియం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 6(వుదయం ప్రతినిధి) ఆరోగ్యమే మహా భాగ్యం అని, ఆరోగ్యంగా వున్నప్పుడే మనుషులు అన్ని పనులను సక్రమంగా చేయగలరని జయశంకర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం డి ఎల్ ఎస్ ఏ హాలులో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. దానికంటే ముందు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు కోర్టు కానిస్టేబుల్స్ తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి మనిషి నిత్యజీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జడ్జి సూచించారు. ఆరోగ్యాన్ని మనం డబ్బుతో వెల కట్టలేమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది

కాబట్టి ప్రతి వొక్కారు తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవడానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సంస్థాగత విషయాల మీద సిబ్బందికి, న్యాయవాదులకు వివిధ సూచనలు చేశారు జడ్జి స్వయంగా పాల్గొని బి పి, షుగర్ పరీక్షలు చేపించుకున్నారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్ళు అందరూ కూడా బి. పి, షుగర్ పరీక్షలు చేపించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ఏ. ఓ. అనితావాని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుభాష్, డాక్టర్ సంపత్, అన్ని కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుళ్ళు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మరియు స్టాఫ్ నర్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు సంచారం ఎలక్షన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సీఐ



చింతలమానేపల్లి, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) కౌటాల సిఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్, టి ఎస్ ఎస్ పి 40 మంది బలగాలతో ఎఫ్ ఆర్ ఓ సిబ్బందితో యుక్తంగా సి ఏ ఎస్ ఓ కార్యక్రమం దిందా గ్రామంలో నిర్వహించి రాబోవు ఎన్నికల యందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఏనుగు సంచారం, వదంతులపై కనబడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు. పోలీస్ బలగాలతో కలిసి వాహన తనిఖీ నిర్వహించి వాహనదారులకు రోడ్డుపై జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జన జాతరసభను విజయవంతం చేద్దాం

## చలో తుక్క గూడ



మేళ్లచెరువు /హుజూర్నగర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి):ఈరోజు తుక్కగూడలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనజాతర సభకు మేళ్లచెరువు నుండి సూర్యాపేట జిల్లా OBC చైర్మన్ శెట్టి రామచంద్రరావు,మాజీ ఎంపీపీ ఇరిగెల రామకృష్ణారెడ్డి,మాజీ గుడి చైర్మన్ గజ్జెల శంకర్ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ డీలర్ వెంకటరెడ్డి,గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ముడెం శ్రీనివాసరెడ్డి,బుస్సా నరసింహారావు, కర్నాటి సైదిరెడ్డి,బత్తుల కోటేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ర్యాలీ గా బయలుదేరడం జరిగింది.

# జన జాతర సభకు బయలుదేరిన బల్మూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు...







అచ్చంపేట 2024 ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్, బాణాల కొండారెడ్డిపల్లి వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తుక్కుగూడలో ఏర్పాటు చసిన జన జాతర మహాసభకు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే హాజరవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# బిజెపి టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గొన్న సీతారాం నాయక్.

నర్సంపేట,ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటా సంతోషంగా ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలందరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే కాంటస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కన్వీనర్ నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, విజయ్, శివ, పృథ్వి, నరేందర్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## చట్ట సభల్లో ప్రజా సమస్యలపై, నిలదీసెందుకు ప్రాతినిధ్యం కల్పించండి ఎండీ జాహంగీర్ ను గెలిపించండ

### – గుండు వెంకటనర్సు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం పతినిధి : మోత్కూరు మండలం రాగిబావి సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం ఏన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ....గత యుపిఎ ప్రభుత్వంలో, గ్రామాలలో వలసలు నివారించి, స్థానికంగా పనులు కల్పించాలని, చట్టసభలలో, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం లాంటివి వచ్చాయని తెలిపారు. ఈ పదేండ్ల మోడీ పాలనలో, ఉ పాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే కాక, ప్రజలపై పన్నుల వేసి, సామాన్యులు నిత్యావసర సరుకులు కొనలేని పరిస్థితి కల్పించిందని, అన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వాళ్లకు అమ్మడం, ప్రభుత్వ సంస్థలను తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ, న్యాయ వ్యవస్థను సైతం, శాసించే రీతిలో, బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని విమర్శించారు. స్వార్థ, అవకాశ వాద నాయకులు, ప్రజలలో ఉన్న, లేకున్నా, డబ్బులతో గెలవాలనే వారికి, ఈ ఎన్నికల్లో, తగిన గుణపాఠం చెప్పాలని, కోరారు. ఈ నియోజక వర్గ సమస్యలపై, పూర్తి అవగాహన కలిగి, ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో ప్రజలు అదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పసునూరి చంద్రా రెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాణుగుల రమేష్, ఎన్నం కలమ్మ, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం వెంకట్ రెడ్డి, కొంపల్లి గంగయ్య, బాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 06 వుదయం పతినిధి : మోత్కూర్ మున్సిపాలిటీలోని వార్డులో బిజెపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి ఘనంగా టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ పతి బూతులు కనీసం 350 ఓట్లు వచ్చేటట్లు ప్రణాళికలు రూపొందించాలని బూతులోని వివిధ కుల సంఘ నాయకులు ముఖ్యమైన నాయకులను కలిసి డాక్టర్ బూర నర్సయ్య గెలుపు ప్రాధాన్యతను వివరించి వారి సెల్ఫోన్ నెంబర్లు సేకరించాలని .బూతులోని వారందరికీ మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా ప్రచారం నిర్వహించాలని కోరారు వివిధ పార్టీల్లోని కార్యకర్తలు బిజెపి పార్టీలోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారని వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీనిబలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా



నాయకులు కొంతం నాగార్జున రెడ్డి దొంతి నరసింహారెడ్డి .గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి . పట్టణ నాయకులు చేకూరి మల్లేష్ జక్క మోహన్ రెడ్డి. కాంబోజు మహేందర్ చాడ మంజుల .ముత్తినేని తిరుమలేష్. జినుకల దశరథ కందుకూరి ప్రకాష్. పసునూరి యాదగిరి ఎడ్ల రాము గొడుగు చంద్రమౌళి బత్తులయాదగిరి మధు శ్రీనివాస్ నిలిగొండ మచ్చగిరి అన్నపు సత్యనారాయణ దంతూరి భాను భయాన్ని రాజు కొప్పుల మధుసూదన్ . సజ్జనం మనోహర్ మల్లె పోయిన మచ్చ గిరి టంగుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) తండ్రి పోరాటం లో తన వంతు కృషి చేస్తూ వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరిచే చంద్ర గిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులి వర్తి నాని తనయుడు పులి వర్తి వినీల్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం తిరుపతి రూరల్ లోని టిడిపి కార్యాలయంలో నాయకులు బారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రి లోని కష్ట పడే తత్వం తల్లి లోని పట్టుదల పట్టుదల వినీల్ లో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆయన ఆయురారోగ్యలతో కల కాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## విప్లవ కళారంగ భీష్ముడు కానూరి వర్ధంతి సభను విజయవంతం చేయండి

### – సనప పొమ్మయ్య





మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 6. వుదయం జిల్లా ప్రతినిధి: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సభ ఏప్రిల్10వ తేదీన బయ్యారంలో జరుగుతుందని,ఆ సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ ఐ కె ఎమ్ ఎస్) జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. ఈరోజు బయ్యారం మండలం సుద్దరేవులో కానూరి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోట్ల రామనర్సయ్య సాన్నిహిత్యంతో నక్సల్బరీ పుద్యమానికి అండగా నిలబడ్డాడని, ఖమ్మంలో జరిగిన మొదటి విరసం మహాసభకు కానూరి హాజరయ్యారని అన్నారు. విరసం సభ్యుడిగా వుంటూ అనేక మహాసభల్లో పాల్గొని ప్రగతి భాగోతం తదితర కళారూపాలను నేర్పించి ప్రదర్శించాడని, కుట్ర భాగోతం రాశాడని,ఆ క్రమంలోనే 1974లో ఉస్మానియా యూనివర్శిటీలో పి.డి.యస్.యు. విద్యార్థులతో పరిచయం ఏర్పడి ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహాయంతో "అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య'ను నెలకొల్పారన్నారు. హైదరాబాద్ అరుణోదయ కళాకారులు రాష్ట్రంలో పర్యటిస్తున్నపుడే ఎమర్జెన్సీరావడంతో అనేక మంది నాయకులూ, కళాకారులు అరెస్టు అయ్యారని, తీవ్రమైన అణచివేత అమలు జరిగిందని,ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత వివిధ జిల్లాల్లో వున్న కళాకారులను సమావేశ పరిచి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యగా పునరుద్ధరించి కానూరిగారు అరుణోదయ వ్యవస్థాపకులయ్యారన్నారు. 1945లో 20 సంవత్సరాల వయస్సులో సాంప్రదాయ కళారంగం నుంచి ప్రజానాట్య మండలిలోకి ప్రవేశించిన కానూరి ఆవాటి నుండి తుదిశ్వాస వరకూ కళారంగమే శ్వాసగా, ఆశగా బ్రతికారన్నారు. ఆయనకు కళలూ సాహిత్యంపై మంచి పట్టుకూడా వుందని, అక్షరాలతో ఆటలాడుకొని పదాలతో పద్యమాలలు కట్టినవాడు కానూరి అన్నారు. అమ్మా వందనం తెలుగులమ్మా వందనం అంటూ తెలుగు భాషను తేలిక భాషగా మార్చి ప్రజల చెంతకు చేర్చినవారిని ఘనంగా కీర్తించాడని, తూర్పుకొండల మీద అరుణకాంతులు జ్వాలై మండినపుడు, తీర గోదావరి గిరిజనశరఖాలై ఉద్యమించినపుడు ఆ అమరుల త్యాగాలను వీరగాథల పాటగా ప్రజలకు పరిచయం చేశాడన్నారు. ఇందిరమ్మ శోషలిజం ఎందాకొచ్చిందిరో ఇంద్రవెల్లిలో వందమందిని మింగిందిరో అంటూ దళారీ పాలకులు గొప్పగా చెప్పే పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు బట్టలిప్పి ఉతికి ఆరేశాడన్నారు. ప్రపంచాధిపత్యం కోసం అమెరికా వెనుకబడిన దేశాలపై కత్తులు దూస్తున్నపుడు నీ బూటకాలు నాటకాలింక సాగర్ అంటూ పాటలు రాసి చైతన్యపరిచాడని,ఆయన తడమని రంగంలేదన్నారు. అగమ్యగోచరంగా వున్న విద్యారంగంపై తను పాటను ఎక్కుపెట్టాడని, ఒకటేమిటి? బీడీ ఆకుల్ని, బొగ్గుపొరల్ని, పోడుభూముల్ని అందులో శ్రమజీవులపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా, ఇల్లు వదిలి అన్ని జిల్లాలను తన ఇంటిగా భావించి ఆ జిల్లాల ప్రాముఖ్యతపై అనేకపాటలు రాశాడని, అన్ని జిల్లాల్లోని అమరుల త్యాగాలకు అంజలి ఘటించి అనేక పద్యాలు రాశాడన్నారు. అనేక పాటలకు, పద్యాలకు తన ఊపిర్లూది ప్రాణంపోశాడన్నారు. జార్జిరెడ్డి, శ్రీకాకుళ పోరాటం, విప్లవ సింహం రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య హరికథలు, డాక్టర్ కొట్నీస్, గురజాడ, ఝాన్సీ లక్ష్మీబాయ్, భగత్సింగ్ బుర్రకథలు రాసి కళాకారులకు శిక్షణ యిచ్చారన్నారు. బాయి భాగోతం, రాజధాని రగడ, ప్రగతి, ఇందిరాజాలం, యక్ష గానాలు, ఒగ్గు కథలు, జనగానం (నృత్య కళారూపం), కాచినపల్లి అమర వీరుల రక్తగానం, నెల్లిమర్ల కార్మికులు పోరాట బుర్ర కథలను రాశారని, ఆయన రచించిన వీర గాథలు పాడరా.. విప్లవ ధీర చరితలు పాడరా" అనే పాట నక్సల్బరీ నాటి నవయుగ శివలీలల్లా రాష్ట్రమంతా ప్రతిధ్వనించిందన్నారు. వుమ్మడి రాష్ట్రంలో వందలాది శిబిరాలు నిర్వహించి వేలాది మంది కళాకారులకు శిక్షణ యిచ్చారని, నక్సల్బరీ వుద్యమం నుంచీ గోదావరిలోయ ప్రజా సాహిత్యం వరకూ వ్యంగ్య రచయితగా పేరొందారన్నారు. కళలను వాణిజ్య విలువలు అడ్డుకుంటున్న వేళ ప్రజా కళాకారుడిగా కానూరి నిబద్ధతగా నిలబడ్డారని, స్వాతంత్ర్య యోధుల పెన్షన్ను కూడా నిరాకరించారని అన్నారు. ఎంతోమంది అరుణోదయ కళాకారులను తీర్చి దిద్దిన జన చైతన్య దీప్తి కానూరి స్మృతి ''విప్లవ కళా రూపాలకు". కళాకారులకు తీరని లోటని, ప్రజా కళల పట్ల ఆయనకు గల అంకిత భావాన్ని, విప్లవోద్యమ నిబద్ధతను, క్రమశిక్షణను నేటి తరాలు అంది పుచ్చుకోవాల్సిన ఉత్తమ విలువలను మనకు అందించాడని,ఆయన తన కుటుంబంపై మక్కువను ఏనాడు పెంచుకోలేదని,తన అంతిమశ్వాస వరకూ కామ్రేడ్ మావో చెప్పినట్టు సింపుల్ లివింగ్ హైథింకింగ్ ను ఆచరించిన మనిషి, చేతిలో కర్ర, చంకలో సంచి, భుజాన ధోవతితో తనకంటూ ఒక అస్థిత్వాన్ని మిగుల్చుకొని మనందరికి ఆశయాలను పంచి వెళ్ళిన కామ్రేడ్ కానూరికి విప్లవ జోహార్లు అర్పిద్దామన్నారు. వారి ఆశయాన్ని సాధించే దిశగా కృషి సాగిద్దాం. ప్రజాకళలకు హారతిపట్టిన ఆ వెలుగుతారను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగుదామని,కామ్రేడ్ కానూరి తాత 9వ వర్ధంతి సభను ఏప్రిల్ 10న బయ్యారంలోని కామ్రేడ్ గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నందున, ఈ సభను విజయవంతం చేయవల్సిందిగా కవులను, కళాకారులను, రచయితలను కోరుతున్నామన్నారు.

ఈకార్యక్రమంలో ఏఐకేయంయస్ నాయకులు లివేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న,గంగారపు బిక్షపతి, తొగరు కొమరయ్య, రాష్ట్ర నాయకురాలు దనసరి కుమారి,నూర్నపాక రాంబాబు, అచ్చయ్య,పాషా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలి

### – గత ఎన్నికలను సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని.
### – జిల్లా కలెక్టర్ కు టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి వినతి.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి): స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు అధికారులందరు సహకరించాలని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కూమార్ ను కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆల్ పార్టీ మీటింగ్ జరిగింది. ఈ సందర్బంగా గత ఎన్నికల్లో పోలింగ్ బూతుల్లో జరిగిన ఘటనలను గురించి కలెక్టర్ కు వివరించారు పులివర్తి సుధారెడ్డి... సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యంత సమస్యాత్మక కేంద్రాల్లో కేంద్ర పోలీస్ బలగాలను మోహరింపు చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని విన్నవించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. నూతనంగా భాద్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు పులివర్తి సుధారెడ్డి.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

ఖానాపురం ఏప్రిల్ 6 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోకనగర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా తీరును జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలుపుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నార్గం వెంటనే అధికారులు తీసుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చేయాలని అధికారులకు తెలుపుతూ వెంటనే గ్రామాలలోని బోర్లు, చేతి పంపులను వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలను కలెక్టర్



సందర్శించారు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి చేయవలసిన మరమ్మత్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డీఈఓ వాసంతి, ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీఓ రవి, ఏపీఓ సునీత, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



చెన్నరావుపెట .(వుదయం ప్రతినిధి ) ఏప్రిల్. 6: కేసముద్రం హరిప్రియ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఖాదర్ పేట గ్రామ బీజేపీ యువ నాయకులు కొనుకటి నవీన్ గారి బంధువులు తోట మంజుల మధుసుధన్ దంపతుల కుమారుడు సాయి రామ్ – సాయి ప్రియ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను బహూకరించిన లిభారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బి జే వై. యం అధ్యక్షులు అచ్చ దయాకర్ నర్సంపేట మండల అధ్యక్షులు ఆముదాల రమేష్ పట్టణ బి జే . వై యం. నాయకులు కొంకిసా విఘ్నేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ కు బయలుదేరిన నాయకుల



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 06 వుదయం ప్రతినిధి : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం నుండి చలో తుక్కుగూడ తెలంగాణ కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ కు మోత్కూర్ వడ్డెర కాలనీ నుండి నుండి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొలుసుల దుర్గయ్య, ఆలకుంట శీను,పసుపుల చెన్నయ్య, పల్లపు నరేష్, వల్లెపు సామి, ఆలకుంట్ల వేణు గొలుసుల లింగస్వామి వల్లేపు దుర్గయ్య వల్లపు సమ్మయ్య.

## విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



ముధోల్, ఏప్రిల్6 (వుదయం ప్రతినిధి): ముధోల్ మండలం బోరేగాం గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించారు. ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వీరాంజనేయ స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులున్నారు.

## తుక్కుగూడెం కాంగ్రెస్ జన జాతర సభకు తరలిన శ్రేణులు..

కొత్తగూడ ఏప్రిల్ 6(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పంచతంత్ర పథకాల అమలు కోసం తలపెట్టిన తుక్కుగూడెం జాతర బహిరంగ సభకు కొత్తగూడ గంగారం మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. శనివారం తుక్కుగూడెంలో తలపెట్టిన జన జాతరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమరం పూరించేందుకు ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ తదితర అగ్రనేతలు



వస్తున్నానేపథ్యంలో ముఖ్యమంత్రి పిలుపుమేరకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లారు.

## గుండెపోటుతో రైతు మృతి.

### – మృతదేహంపై పూలమాల వేసిన ఎంపీటీసీ.

ఖానాపురం ఏప్రిల్ 6 వుదయం ప్రతినిధి: మండలంలోని వేపచెట్టుతండా గ్రామ పంచాయతీకి చెందిన గిరిజన రైతు గుగులోతు భీమానాయక్(50) గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని ఎంపీటీసీ మూడు పుల్ సింగ్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు, నాయకులు ఇస్లావతు వాగియా, మూడు దేవేందర్, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.



## భారీ కాన్వాయ్ తో తుక్కుగూడ సభకు బయలుదేరిన ప్రభుత్వ విప్ బీర్ల



యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట, ఏప్రిల్ వుదయం ప్రతినిధి : హైదరాబాదులోని తుక్కుగూడ లో శనివారం జరిగే బహిరంగ సభకు యాదగిరిగుట్ట నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సుమారు 300 కార్ల భారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఊపి జన జాతరకు వెళ్లారు. సభలో ప్రకటించబోయే ఐదు న్యాయలు 25 గ్యారంటీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు భరోసానిస్తాయని ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య అన్నారు.

# సినిమా



## 'కల్కి' కొత్త రిలీజ్ డేట్ ?

### ప్రభాస్ ఫ్యాన్స్‌కు శుభవార్త

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ ఇతర లీడ్ రోల్స్ చేస్తున్నారు. భైరవ పాత్రలో ప్రభాస్ కనిపిస్తున్నారని చిత్రి యూనిట్ ఇప్పటికే ప్రకటించేసింది. కానీ పద్మావతి పాత్రలో దీపికా పదుకోన్, అశ్వత్థామ పాత్రలో అమితాబ్ కనిపిస్తారనే టాక్ వినిపిస్తోంది. సి. అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల కావాల్సింది. ఆ సమయంలో ఎన్నికల కారణంగా ఈ సినిమా వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారీ బడ్జెట్‌తో కల్కి తెరకెక్కుతున్న సినిమా కావడం.. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఎన్నికలు ఉండటంతో దాదాపు ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వాయిదా వేస్తారని సమాచారం. కల్కి వాయిదా పడుతుందని భారీగానే వార్తలు వచ్చాయి. కానీ చిత్ర యూనిట్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన అయితే రాలేదు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ కూడా కొంతమేరకు నిరాశచెందుతున్నారు. ఇంతలో వారికి ఒక శుభవార్త నెట్టింట వైరల్ అవుతుంది. మే 9న విడుదల కావాల్సిన కల్కి.. మే 30న విడుదల కానున్నట్లు నెట్టింట ఓ వార్త ట్రెండ్ అవుతుంది. ఈమేరకు చిత్ర యూనిట్ కూడా త్వరలో అధికారకంగా ప్రకటన కూడా చేయనున్నారని తెలుస్తోంది. ఈ చిత్రంలో లీడ్ రోల్స్‌లో కనిపించే ప్రభాస్, దీపికా పదుకోన్, అమితాబ్ బచ్చన్‌ల పాత్రలకు సంబంధించిన పూర్వాపరాలను, ఆ పాత్రల తీరు తెన్నులను చెబుతూ ఓ యానిమేటేడ్ వీడియోను రెడీ చేస్తున్నారట. అది డైరెక్ట్‌గా ఓటీటీలో విడుదల చేయున్నారట. అదే సమయంలో కల్కి విడుదల తేదీని కూడా ఫైనల్ చేస్తారట. ఈ విషయంపై త్వరలో అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## స్టార్ హీరోతో పాన్ ఇండియా సినిమా..

### ఛాన్స్ కొట్టేసిన శ్రీముఖి



టాలీవుడ్ స్టార్ యాంకర్ శ్రీముఖి బంపర్ ఆఫర్ కొట్టేసింది. బుల్లితెరపై యాంకర్‌గా ఫుల్ బిజీగా ఉంటూనే.. అవకాశం దొరికినప్పుడల్లా సినిమాలు చేస్తూ వెండితెరపై కూడా శ్రీముఖి మెరిపిస్తుంది. తాజాగా ఆమె మరో క్రేజీ ఆఫర్ పెట్టేసిందని వార్తలు వస్తున్నాయి. పాన్ ఇండియా స్టార్ సినిమాలో ఛాన్స్ దక్కించుకుందని ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అల్లు అర్జున్- అట్లీ కాంబోలో పాన్ ఇండియా ? రేంజ్‌లో ఒక సినిమా రాబోతుందని అది కూడా ఏప్రిల్ 8న బన్నీ పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ప్రకటన వస్తుందని ఈ మధ్య జోరుగు ప్రచారం జరుగుతుంది. ఈ బిగ్ ప్రాజెక్ట్‌లో శ్రీముఖి నటించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో బన్నీకి చెల్లెలుగా ఆమె కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన జులాయిలో నటించి ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ప్రచారం అయితే గట్టిగానే జరుగుతుంది. మెగాస్టార్ చిరంజీవితో భోళా శంకర్ సినిమాలో కూడా శ్రీముఖి నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఖుషీ నడుము సీన్ రీక్రియేట్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే శ్రీముఖి రెగ్యులర్‌గా ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అప్పుడప్పుడు ట్రెండీ డ్రెస్‌లతో ఫోజులు ఇస్తే కుర్రకారులో హీట్ పెంచుతుంది. కొద్దిరోజుల క్రితం యాంకర్ ప్రదీప్‌కు శ్రీముఖికి మధ్య ఏదో కెమిస్ట్రీ నడుస్తోందని వార్తలు వస్తే.. అలాంటి వాటికి చెక్ పెడుతూ తాము ఫ్రెండ్స్ మాత్రమేనని క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. నేడు రష్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి శు భాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రష్మిక సింపుల్ మేకోవర్‌లో బ్యూటిఫుల్‌గా కనిపిస్తోంది. "ది గర్ల్ ఫ్రెండ్" లో ఆమె కాలేజ్ స్టూడెంట్‌గా నటిస్తున్నట్లు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికి 60 శాతం షూటింగ్ పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే పుష్ప 2 చిత్రం నుంచి కూడా రష్మిక ఫస్ట్ లుక్ పోస్ట్ విడుదలైంది. అందులో ఆమె లుక్ చూసిన ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజు ఉండటంతో టీజర్ విడుదల చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటన వచ్చేసింది. ఈ ఏడాదిలో రష్మిక నుంచి దాదాపు నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి.

## వ్యాపారవేత్తను పెళ్లాడనున్న బ్యూటీ!



ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. సినీ తారలు సైతం ఈ ఏడాదిలో ఎక్కువగా వివాహాబంధంలోకి అడుగు పెడుతున్నారు. రకుల్ ప్రీత్ సింగ్, తాప్సీ ఇటీవలే పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా బుల్లితెర నటి, బిగ్‌బాస్ బ్యూటీ ఆర్తీ సింగ్ పెళ్లికి రెడీ అయిపోయింది. దాదాపు 39 ఏళ్ల భామ ఈనెల 25న ప్రముఖ వ్యాపారవేత్త దీపక్ చౌహాన్‌ను పెళ్లాడనుంది. ఈ విషయాన్ని నటి వెల్లడించారు. ఈ రోజు తన పుట్టిన రోజు కావడంతో ఆర్తి సింగ్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఏప్రిల్ 25న ముంబైలోని తమ సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లి చేసుకోనున్నట్టు ఆర్తి తెలిపారు. హల్దీ, మెహందీతో పాటు ఫెరాస్ వంటి వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు. అయితే మాది అరెంజ్‌డ్ మ్యారేజ్ అని వెల్లడించారు. ఢిల్లీలోని గురూజీ ఆలయంలో దీపక్ నిశ్చితార్థం చేసుకున్నట్లు తెలిపింది. ఈ వివాహానికి నటులు గోవిందా, సల్మాన్ ఖాన్, సిద్ధార్థ్ శుక్లా, షెహనాజ్ గిల్ లాంటి బాలీవుడ్ ప్రముఖులు హాజరు కానున్నారు. కాగా.. ఆర్తి ప్రధానంగా మాయకా, గృహస్తి, ఉత్తరన్, ఉడాన్, పరిచయ్, ససురల్ సిమర్ కా, దేవాన్ కే దేవ్...మహదేవ్, వారిస్ లాంటి టీవీ సీరియల్స్‌లో నటించింది. 2019లో బిగ్ బాస్ -13 సీజన్‌లో కంటెస్టెంట్‌గా పాల్గొని నాలుగో రన్నరప్‌గా నిలిచింది. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేసిన ఈ రియాలిటీ షోలో రెండేళ్లుగా పని లేకపోవడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యానని వెల్లడించింది.

## లావణ్య స్టన్నింగ్ వీడియో చూశారా?



మెగా కోడలు లావణ్య త్రిపాఠి ఇటీవలే వేకేషన్ నుంచి తిరిగొచ్చింది. వరుణ్ తేజ్‌తో పెళ్లి తర్వాత తొలిసారి ట్రిప్‌కు వెళ్లిన లావణ్య ఎప్పటికప్పుడు ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంది. లావణ్య పెళ్లి తర్వాత ఆమె నటించిన మిస్ ఫర్‌ఫెక్ట్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను అలరించింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే లావణ్య.. తాజాగా షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జిమ్‌లో తన వర్కవుట్స్‌కు సంబంధించిన వీడియోను లావణ్య ఇన్‌స్టాలో షేర్ చేసింది. అత్యంత కఠినమైన సాధన చేస్తూ కనిపించింది. ఈ వీడియోను చూసిన పలువురు లావణ్య సూపర్బ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. లావణ్య తన ఇన్‌స్టాలో రాస్తూ..'నాలుగు నెలల తర్వాత జిమ్‌కు వచ్చా. మునుపటిలా మళ్లీ సాధన చేయడానికి నాలుగు రోజులు పట్టింది. నేను చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఇప్పుడైతే మొత్తానికి మళ్లీ నా దారిలోకి వచ్చా' అంటూ రాసుకొచ్చింది. కాగా.. దాదాపు ఏడేళ్ల క్రితం లావణ్య త్రిపాఠి, సందీప్ కిషన్, జాకీష్రాఫ్ ప్రధాన పాత్రల్లో 'మాయావన్' చిత్రం 'ప్రాజెక్ట్ ఓ' రిలీజ్ కానుంది. ఈ సినిమా ఏప్రిల్ 6న థియేటర్లలో సందడి చేయనుంది. 2017లో తమిళంలో విడుదలైన ఏడేళ్ల తర్వాత ఇప్పుడు తెలుగులో విడుదల చేయడం ఏంటి అని సినీ ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు.

# 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెడీ

-మొదటి పేజి తరువాయి

లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను బొంద పెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని వివరించారు. వ్యవసాయశాఖపై అసెంబ్లీలో మాట్లాడిన సమయంలో కేసీఆర్ ఏం చేశారని అడిగారు. ఆ సమయంలో ఇంట్లో పడుకొని, ఇప్పుడు అరుస్తారా అని ఉత్తమ్ విరుచుకుపడ్డారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఇవాళ ఆయన మీడియా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒళ్లంతా పొగరుతో నిండిపోయి... కళ్లు నెత్తికెక్కి... ముఖ్యమంత్రిగా అడ్డగోలుగా ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. అందుకే 104 ఎమ్మెల్యేల నుంచి 39 మందికి పడిపోయారని... ఇప్పుడు అందులోను 20, 25 మంది కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్నారు.

తెలంగాణలో ఇరిగేషన్ శాఖను, ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది కేసీఆర్ అని విమర్శించారు. నిన్న



కేసీఆర్ మాట్లాడిన భాష దారుణంగా ఉందని మండిపడ్డారు. లత్కోర్... రండలు... చవటలు... దద్దమ్మలు అని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ గారూ... మేమేం దొంగ పాస్‌పార్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు... గొప్ప చరిత్రతో వచ్చాం... బాధ్యతలను నిజాయతీగా నెరవేరుస్తున్నాం అన్నారు. మీలా కాంట్రాక్టర్లకు బ్రోకర్లుగా పని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ అలా మాట్లాడినందుకు సిగ్గు శరం ఉండాలని ధ్వజమెత్తారు.

కృష్ణా జలాలను ఏపీ సీఎం వైఎస్ జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారన్నారు. రూ.90వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు కట్టలేకపోయావని విమర్శించారు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో అయితే ఉరిశిక్ష వేస్తారన్నారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో నిత్యం సమీక్షిస్తున్నామన్నారు. వారి ఇబ్బందులను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

**కేసీఆర్ కమీషన్ల కక్కుర్తి**

సూర్యాపేటకు వదిలింది సాగునీరు కాదు తాగునీరు మాత్రమేనని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కేసీఆర్ కమీషన్ల కక్కుర్తి వల్లే అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాస్త కాళేశ్వరం ప్రాజెక్టుగా మారిందని విమర్శించారు. ఈ కరువు కేసీఆర్ తెచ్చిందని.. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి, విద్యుత్ సమస్య లేదని ఉత్తమ్ వివరించారు. కేసీఆర్ చెప్పే కళ్లబొల్లి కబుర్లను జనం విశ్వసించడం లేదని వివరించారు.

# నాలుగు నెలల్లోనే వ్యవసాయం సంక్షోభం

-మొదటి పేజి తరువాయి

వస్తుందని ఊహించలేదని.. ఇలాంటి దుస్థితికి కారణం సీఎం రేవంత్ రెడ్డి సర్కారే అని మండిపడ్డారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతుదీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ. 7 వేల కోట్లు సిద్ధంగా పెట్టామని అయితే రైతుబంధు ఇవ్వొద్దంటూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆపిందని గుర్తు చేశారు. రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఈసీకి రేవంత్ లేఖ రాయాలి**

రైతులకు 500 బోనస్ ఇవ్వమని అడిగితే ఎలక్షన్ కోడ్ ఉందని సీఎం, మంత్రులు చెబుతున్నారని.. పాలన తన చేతుల్లో లేదని సీఎం రేవంత్ అనడం సిగ్గు చేటని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పంటలకు బోనస్ ఇస్తామని ఈసీకి రేవంత్ లేఖ రాయాలని అన్నారు. ఇందుకు తాము కూడా మద్దతిస్తామన్నారు.

**కాంగ్రెస్ తెచ్చిన కరువు**

కరువు వస్తే మమ్మల్ని తిడతారా అని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు. 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యింది. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. అందుకే.. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయ్. ఎర్రటి ఎండల్లో కూడా



చెరువులు మత్తళ్లు దూకినాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువని అన్నారు.

**కేసీఆర్ వస్తున్నారని నీళ్లు వదిలారు**

'300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగాయి. కేసీఆర్‌ను బద్నాం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు. యూట్యూబ్‌లో వచ్చే తప్పుడు వార్తలు చూసి ఆగం కావొద్దు. కేసీఆర్ వస్తున్నారని అన్నారం, సుందిళ్ల నీళ్లు వదిలారు. హరీశ్‌రావు హెచ్చరిస్తే కూడవెల్లి వాగుకు నీళ్లు ఇచ్చారు. ఇన్నాళ్లు నీళ్లు ఉన్నా కూడా ఇవ్వలేదని అర్థమైంది కదా.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తామని మోసం చేసింది. రూ. వరికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ఇవ్వడం లేదు. ఎర్రటి ఎండల్లో కేసీఆర్ రైతుల దగ్గరికి వెళ్లి భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల తరుపున కొట్లడుదాం. రేపటి నుంచి కండువా వేసుకొని రైతులకు వచ్చే బోనస్‌పై కాంగ్రెస్ పార్టీని నిలదీద్దాం. మిషన్ భగీరథ అప్పగించినా నీళ్లిచ్చే తెలివి కాంగ్రెస్‌కు లేదు. వండిన అన్నం వడ్డించే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజలకు వివరించాలి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రజల మాటే.. మా మేనిఫెస్టో

-మొదటి పేజి తరువాయి

ఆరు గ్యారెంటీలు ఇచ్చి... వాటిని అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఏ గ్యారెంటీని లేదా ఏ హామీని అయితే ఇచ్చామో... ఆ మాట నిలబెట్టుకున్నట్లుగా తెలంగాణ ప్రజలందరికీ తెలుసునన్నారు. తెలంగాణలో హామీలను నెరవేర్చినట్లు జాతీయస్థాయిలో కూడా నిలబెట్టుకుంటామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ హామీలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ మేనిఫెస్టో కాంగ్రెస్ గొంతు అనుకోవద్దని... ఇది యావత్ భారత దేశం యొక్క గొంతు అన్నారు. మేనిఫెస్టోలోను ఐదు న్యాయసూత్రాలు ఐదు భారతీయ ఆత్మలు అన్నారు.

ఐదు న్యాయసూత్రాలలో మొదటిది... యువతకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.1 లక్ష వేతనంతో ఏడాది పాటు శిక్షణ ఇచ్చి... ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోలో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు.

కొన్ని రోజుల కిందటే ఇక్కడే తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశా కొన్ని నెలల క్రితం తెలంగాణకు చేసిన వాగ్దానం గుర్తుంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం తెలంగాణలో హామీలు నెరవేర్చినట్లు దేశంలోనూ మాట నిలబెట్టుకుంటాం దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తాం ఐదు న్యాయసూత్రాలు భారతీయుల ఆత్మ యువతకు శిక్షణా కార్యక్రమాలు పెట్టబోతున్నాం ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టాం మోదీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు నిరుపేదలయ్యారు తెలంగాణలో 30 వేల ఉద్యోగాలిచ్చాం మరో 50 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం రూ.500కు గ్యాస్ ఇచ్చాం 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇచ్చాం దేశ ప్రజల మనసులోని మాటే మా మేనిఫెస్టో నారీ న్యాయ్‌తో దేశ ముఖ చిత్రం మారబోతోంది ప్రతి మహిళ ఖాతాలోకి రూ.లక్ష నగదు జమ చేస్తాం పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తాం దేశంలో నిత్యం 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మేం అధికారంలోకి రాగానే రైతుల రుణాలు మాఫీ చేస్తాం ధనవంతులకు మోదీ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారు రైతులకు మాత్రం మోదీ రూపాయి కూడా మాఫీ చేయలేదు స్వామినాథన్ ఫార్ములా ప్రకారం రైతులకు మద్దతు ధర ఇస్తాం దేశంలో 50 శాతం మంది వెనుకబడిన వర్గాలే బడుగుల జానాభా 50 శాతం ఉంటే ఆదాయం 5 శాతమే కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తాం గతంలో ఉన్న సీఎం ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో మీకు తెలుసు వేల మంది ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేయించాడు ఇంటెలిజెన్స్, పోలీసు వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశాడు రాత్రి పూట ఫోన్ చేసి డబ్బులు వసూలు చేశారు ప్రభుత్వం మారగానే డేటా మొత్తం ధ్వంసం చేశారు తెలంగాణలో కాంగ్రెస్ పని మొదలు పెట్టింది.. నిజం మీ ముందుంది కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో రిలీజ్ చేసిన రాహుల్‌గాంధీ తుక్కుగూడ జనజాతర సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఆవిష్కరించిన రాహుల్

తెలంగాణకు సంబంధించి మేనిఫెస్టోలో 23 అంశాలు న్యాయపత్రం పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టో 5 గ్యారెంటీల పత్రం పేరుతో మేనిఫెస్టో విడుదల

మహిళల కోసం నారీన్యాయ్ చట్టం తీసుకు వస్తామన్నారు. తాము ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టామన్నారు. పేదింటి మహిళకు ఏడాదికి రూ.1 లక్ష సాయమందిస్తామన్నారు. నేరుగా మహిళల ఖాతాల్లో వీటిని జమ చేస్తామన్నారు. తద్వారా ఒక్క కుటుంబానికి కూడా సంవత్సర ఆదాయం రూ.1 లక్ష కంటే తక్కువ ఉండకుండా చూస్తామన్నారు. నారీ న్యాయ్‌తో దేశ ముఖచిత్రం మారబోతుందన్నారు.

మూడోది కిసాన్ న్యాయ్ అని... దీంతో రైతులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. రైతులు పండించే ఉత్పత్తులకు మద్దతు ధర చట్టబద్ధం చేస్తామన్నారు. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం మద్దతు ధర ఇస్తామన్నారు.

నాలుగోది కార్మిక్ న్యాయ్ అని రాహుల్ గాంధీ ప్రకటించారు. కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.400 ఉండేలా చూస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకూ వేతనం పెంచుతామన్నారు.

ఐదో హామీగా... తొంభై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అత్యంత ధనికుల్లో దళితులు, ఆదివాసీలు కనిపించరని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ సహా అన్ని వర్గాల్లో దళితులు, గిరిజనులకు అన్యాయం జరుగుతోందన్నారు. తాము కులగణన చేయబోతున్నట్లు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఆర్థిక సర్వే కూడా చేయిస్తామన్నారు. ప్రజల హక్కులను తాము అమలు చేయబోతున్నట్లు చెప్పారు.

## ఫోన్ టాపింగ్ కేసులు సాధ్యమేనా

**హైదరాబాద్ :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణలో వెల్లడవుతున్న విషయాలు అంటూ మీడియాలోకి వస్తున్న అంశాలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ హడావుడి చూసి దేశం మొత్తం ఆశ్చర్యపోతోంది. ట్యాపింగ్ అలా జరిగిందా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. కానీ నిరూపించగలరా అన్నది మాత్రం సందేహంగా? మారింది. న్యాయనిపుణులు కూడా ట్యాపింగ్ అంశాన్ని నిరూపించడం అసాధ్యమన్న భావనలో ఉన్నారు. ఎందుకంటే అసలు ఇప్పటి వరతూ ఒక్కటంటే ఒక్క కేసు కూడా టెలిగ్రాఫ్ చట్టం కింద పెట్టలేదు. టెక్నాలజీ కనిపించని ఈ కాలంలో ఇంకా అసాధ్యమన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ట్యాపింగ్ పేరుతో తెలంగాణలో జరుగుతున్నహడావుడిలోనూ ట్యాపింగ్ కేసు కాదు. బ్లాక్ మెయిల్ చేయడం .. డబ్బులు వసూలు చేయడం వంటివి పెడుతున్నారు. అంటే ట్యాపింగ్ ద్వారా ఫలానా నేరాలు చేశారని అంటున్నారు. అందుకే కేటీఆర్ ఏమీ చేయలేరని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టూనే తిరుగుతోంది. అనేక రకాల ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చాలా డేరింగ్ ప్రకటన చేశారు. కేటీఆర్ ధైర్యానికి చాలా కారణాలు ఉన్నాయని అనుకోవచ్చు. అందులో మొదటిది ఫోన్ ట్యాపింగ్ అనే నేరాన్ని ఇప్పటి వరకూ నిరూపించలేదు. నిరూపించే టెక్నాలజీ ఉందా అది మన న్యాయవ్యవస్థను మెప్పిస్తుందా అన్నదానిపై ఎన్నో డౌట్లు ఉన్నాయి. అందుకే టెలిగ్రాఫ్ చట్టం ప్రకారం ఇంత వరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేకపోయారని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ పోలీసులు టెలిగ్రాఫ్ యాక్ట్ కేసు పెడతామని చెప్పారు కానీ.. ఇంత వరకూ పెట్టారో లేదో స్పష్టత లేదు. ప్రస్తుతం తెలంగాణలో ట్యాపింగ్ ఇష్యూ మీద జరుగుతున్న వ్యవహారం విచారణలు ఏవీ నిజమైన ట్యాపింగ్ కేసు కాదు. ట్యాపింగ్ చేసి ఏం చేశారన్నదానిపైనే విచారణ జరుపుతున్నారు. ఫలానా చోట్ల డబ్బులు పట్టుకున్నామని వారిని బ్లాక్ మెయిల్ చేశామని ఫలానా వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకుని ఆస్తులు రాయించుకున్నారన్న కోణంలోనే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. వీటి ఆరోపణలకు మూలం ట్యాపింగ్. ప్రత్యేకంగా వార్ రూముల్ని పెట్టుకుని ట్యాపింగ్ వ్యవహారాల్ని నడిపించారని పోలీసులకు స్పష్టంగా తెలుసు.

## మాదాపూర్ పీఎస్‌పై ఏసీబీ దాడులు.. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై



**హైదరాబాద్:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం(ఏప్రిల్ 6) ఏసీబీ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఎస్సై రంజిత్, రైటర్ విక్రమ్ ఏసీబీ పోలీసులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ పోలీసులు లంచం వ్యవహారంపై విచారిస్తున్నారు. మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది అవినీతి వ్యవహారంపై రెండు రోజులుగా ఏసీబీ అధికారులు నిఘా పెట్టారు. ఇందులో భాగంగా ఎస్సై, రైటర్ అవినీతి వ్యవహారం బయటపడింది.

## లిక్కర్ స్కాం కేసులో ట్విస్ట్.. కవితకు కొత్త టెన్షన్!

**సీబీఐకి స్పెషల్ కోర్టు గ్రీన్ సిగ్నల్..**

**లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ**

**రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన కవిత**



**ఢిల్లీ:** లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే పలు సంచలనాలు నమోదయ్యాయి. ఈ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస? ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలులో ఉన్నారు. వారిని ఈ కేసు విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారిస్తోంది. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. వివరాల ప్రకారం.. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతిచ్చిన ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. కవిత పిటిషన్‌పై ఎప్పుడు విచారణ జరుపుతామో ఈరోజు చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

ఇక, ఈ అంశంలో తన రిప్లై ఇచ్చేందుకు సమయంలో ఇవ్వాలని కోర్టును సీబీఐ కోరింది. దీంతో, సీబీఐ విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను ఏప్రిల్ పదో తేదీకి వాయిదా వేసింది. అనంతరం, అప్పటి వరకు స్టేటస్ కో మెయింటైన్ చేయాలని కవిత తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న తర్వాతే ఎలాంటి ఆదేశాలైనా జారీ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.

సీబీఐకి స్పెషల్ కోర్టు గ్రీన్ సిగ్నల్..

ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాం కేసులో కవిత నుంచి మరింత సమాచారం సేకరించాల్సి ఉందని, ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ శుక్రవారం ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కవిత తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నేపథ్యంలో.. అక్కడే విచారిస్తామని కోర్టుకు విన్నవించింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన కొందరు కవిత పేరును ప్రస్తావించారని, ఈ నేపథ్యంలో ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సిన అవసరం ఉందని వివరించింది. సీబీఐ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు.. జైలులో కవితను విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు తీహార్ జైలు అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కవితను విచారించేందుకు ఒక రోజు ముందుగానే జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని సీబీఐకి ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది.

## హైదరాబాద్ కేబుల్ బ్రిడ్జిపై హిట్ అండ్ రన్, ఒకరి మృతి, ఒకరికి సీరియస్



**హైదరాబాద్:** నగరం నడిబొడ్డున మరో హిట్ అండ్ రన్ కేసు నమోదు అయ్యింది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై ఫొటోలు దిగుతుండగా ఓ కారు ఇద్దరు యువకుల్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక కేబుల్ బ్రిడ్జిపై ఫొటోలు దిగుతున్నారు ఇద్దరు. ఆ సమయంలో ఓ కారు వేగంగా వచ్చి వీళ్లను ఢీ కొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో అక్కడికక్కడే చనిపోయిన వ్యక్తిని అనిల్‌గా గుర్తించారు. తీవ్ర గాయాలపాలైన అజయ్.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ప్రమాదానికి కారణమైన కారును గుర్తించినట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో అసలు ఆట మొదలైంది

-మొదటి పేజి తరువాయి



ప్రజలు నినదిస్తున్నారు. మోదీ విశ్వనేతగా ప్రపంచానికి మార్గదర్శనం చేస్తున్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్ ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు కానుంది. కాంగ్రెస్ ఇంతకంటే ఎదగలేదు. తెలంగాణలో అసలు ఆట మొదలైంది. రాష్ట్రంలో బీజేపీని ఏమీ చేయలేరు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ నేతలు గారడీలు చేస్తున్నారు. గ్యారంటీల అమలు మీద సీఎం రేవంత్ రెడ్డికి దృష్టి లేదు కానీ.. పార్టీ ఫిరాయింపుల మీదే ఆయన ఫోకస్ పెట్టారు. తెలంగాణలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం. ఆర్టికల్ 370 రద్దు చేసి కశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేస్తున్నాం. అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తి చేశాం. ట్రిపుల్ తలాక్ రద్దుచేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచాం. బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతోంది. రాష్ట్రంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్నాను అంటూ కామెంట్స్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.